ప్రజాశక్తి

సోమవారం 29 ఏప్రిల్ 2024 1

అనంతపురం

శ్రీ సత్యసాయి

తాడిపత్రికి వ్యవసాయ కళాశాలనిస్తాం..

సంక్షేమాన్ని నేరుగా అందించాం

బహిరంగసభలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి

తాడిపత్రి బహిరంగ సభలో మాట్లాడుతున్న సిఎం జగన్మోహన్‌రెడ్డి

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

ఈ ఐదేళ్ల పాలనలో సంక్షేమాన్ని నేరుగా ప్రజలకు అందించామని, అదే విధంగా తాము అధికారంలోకి వస్తే తాడిపత్రికి వ్యవసాయ కళాశాలను మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి హామీనిచ్చారు. ఆదివారం తాడిపత్రిలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. తాడిపత్రి పట్టణంలోని వైఎస్ఆర్ సర్కిల్‌లో జరిగిన బహిరంగ సభకు పెద్దఎత్తున జనం తరలొచ్చారు. ఈ సభలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ప్రజలను ఉద్దేశించి ప్రసంగించడంతోపాటు తాడిపత్రిలోని అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీనిచ్చారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం పూర్తి చేసామని చెప్పారు. ప్రజలకు మరింత మేలు జరగాలంటే వైసిపిని గెలిపించాలని కోరారు. తెలుగుదేశం, జనసేన, బిజెపి కూటమిని విమర్శించారు. మరోమారు మోసం చేయడానికే ఆ మూడు పార్టీలు జతకట్టాయని విమర్శించారు. గతంలో 2014లో ఇదే రకంగా జతకట్టి వచ్చి హామీలిచ్చి మోసం చేసారని దుయ్యబట్టారు. 2014 మెనిఫెస్టోను చూపించారు. రైతుల రుణాలుమాఫీ చేస్తానని, మహిళా సంఘాల రుణాలు మాఫీ చేస్తానని ఇలా అనేక హామీలిచ్చి అమలు చేయలేదని చెప్పారు. ఇప్పుడు ఈ ఎన్నికల సమయంలోనూ ముగ్గురు కలసి ప్రజల ముందుకు సూపర్ సిక్స్, సూపర్ సెవన్ అంటూ మయ మాటలతో మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. చంద్రబాబు చంద్రముఖి లాంటోడని అతడిని మళ్లి తెచ్చుకునే ప్రయత్నం చేయొద్దని సూచించారు. వీరి మాటలను నమ్మవద్దని చెప్పారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న పార్టీ వైసిపి అని పేర్కొన్నారు. ప్రజలకు సంక్షేమ పాలనను అందించామన్నారు. సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి నేరుగా లబ్దిదారుల ఇంటి వద్దకే పథకాలు

మిగతా 3లో

సమావేశంలో పాల్గొన్న నాయకులు

మేడే ను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

శ్రీ సత్య సాయి జిల్లాలో మేడేను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇఎస్ వెంకటేష్ పిలుపు నిచ్చారు. ఆదివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 1886 సంవత్సం అమెరికాలోని చికాగో నగరంలో కార్మిక వర్గం 8 గంటల పనిదినం కోసం పెద్దఎత్తున పోరాటం చేసి 8గంటల పనిదినం సాధించిన రోజే మేడే అన్నారు. 138 సంవత్సరాలుగా సాధించుకున్న హక్కులు ఈ పది సంవత్సరాలలో కనుమరుగయ్యే విధంగా కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని విమర్శించారు. హక్కుల సాధనకు కార్మికులు ఐక్యం కావాలని పిలుపు నిచ్చారు. కష్టాలు, బాధలు, వేతన సమస్య, కనీస వేతనం సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగ కార్మికులు ఎదురు చూస్తున్నారని తెలిపారు. దుకాణాల్లో 12 నుంచి 15 గంటలు పని చేయిస్తున్నా గత, ప్రస్తుత పాలకులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల కాలంలో మేడేను పెద్దఎత్తున నిర్వహించాలని సిఐటియు పిలుపు నిస్తోందన్నారు. ఈ ఎన్నికల యుద్ధం వైసిపికి, టిడిపి, జనసేనకీ మధ్య కాదని భారత జనతా పార్టీకి ప్రజలకూ మధ్య జరిగే యుద్ధమని అన్నారు. గత పదేళ్లుగా ఈ రాష్ట్రాన్ని పాలించిన ఈ పార్టీలు విభజన చట్టం లోని హామీలను అమలు చేయించుకోడానికి విశాఖ ఉక్కు ప్రైవేటు పరం కాకుండా ఆపడానికి నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కేంద్రంలోని మోడీ ప్రభుత్వాన్ని ఏనాడూ నిలదీయలేదన్నారు. జిల్లాలో కార్మికుల ఓట్లు కోసం పాలకులు ప్రాకులాడుతున్నారని, ఏనాడు కార్మికుల హక్కులు, వారి సమస్యలు పట్టించుకొని వారికి ఓటు అనే ఆయుధంతో సరైన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో సిఐటియు ముందుకు వెళు తుందన్నారు. మే ఒకటవ తేదీ మేడే సందర్భంగా నగరంలో ఉదయం 10 గంటలకు ర్యాలీ ప్రారంభమవుతుందని గణేష్ సర్కిల్ నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అక్కడే సభ కూడా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. మేడే వేడుకులకు ఎన్నికల కమిషన్ అనుమతిని తీసుకోవడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు రామకృష్ణ, బ్యాళ్ల అంజి, సిద్ధూ తదితరులు పాల్గొన్నారు.

వైసిపిది ప్రజలను వంచించే మేనిఫెస్టో

టిడిపి అనంతపురం ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

మరోసారి అబద్ధపు హామీలతో ప్రజలకు ముందుకు వస్తున్న జగన్ రెడ్డిని ప్రజలు నమ్మరని, వైసిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజలను వంచించేలా ఉందని టిడిపి అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ విమర్శించారు. ఈ మేరకు ఆయన ఆదివారం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయాన్నే రాజీవ్ చిల్డ్రన్స్ పార్క్‌లో వాకర్స్‌తో కరచాలనం అభివాదం చేస్తూ ఓట్లను అభ్యర్థిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ఇండోర్ స్టేడియంలో షటిల్ ఆడుతూ అందరిని ఆకట్టుకున్నారు. స్టేడియం పార్కుల్లో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కనీసం తాగునీరు కూడా లేకుండా చేశారని కొందరు ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప ఎక్కడా పార్కులు,

వృద్ధురాలితో మాట్లాడుతున్న దగ్గుపాటి ప్రసాద్

మిగతా 3లో

సంక్షేమ పాలనకు పట్టం కడదాం

వైసిపి ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-వజ్రకరూరు

ఐదు సంవత్సరాలు ప్రజా సంక్షేమ పాలన అందించిన వైసిపి ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి గెలిపించుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వర్‌రెడ్డి పిలుపు నిచ్చారు. ఆదివారం వజ్రకరూరు, కమలపాడు, కమలపాడు తండా గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. ఇప్పుడు కూడా మరోసారి మోసం చేసేందుకు బిజెపి, జనసేన పార్టీలతో జతకట్టి వస్తున్నాడన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వేశ్వరరెడ్డి, శంకరనారాయణను

ప్రజలకు నమస్కరిస్తున్న వై.విశ్వేశ్వరరెడ్డి

మిగతా 3లో

కూటమి, వైసిపి హామీలు నమ్మొద్దు

ఇండియా వేదిక రాప్తాడు ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శంకర్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న వైసిపి, కూటమి పార్టీల మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని ఇండియావేదిక రాప్తాడు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శంకర్ సూచించారు. ఈ మేరకు యన రాప్తాడు నియోజకవర్గం పరిధిలోని పలు గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికి మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి సాకే శంకర్ మాట్లాడుతూ ఇండియా కూటమి ప్రభుత్వం దేశానికి, రాష్ట్రానికి అవసరం అన్నారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించి తనను గెలిపించాలన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చేందుకు జాతీయ నేత రాహుల్ గాంధీ హామి ఇచ్చారని, పోలవరం ప్రాజెక్టు పూర్తి

మహిళకు నమస్కరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్న శంకర్

మిగతా 3లో

వాల్మీకి విగ్రహానికి పూజలు చేస్తున్న ప్రకాష్‌రెడ్డి

ఐదేళ్లలో రాప్తాడు అభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ప్రజాశక్తి-ఆత్మకూరు

ఐదేళ్లలో రాప్తాడును బ్రహ్మాండంగా అభివృద్ధి చేశామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ఆదివారం రాప్తాడులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చాక రాప్తాడులో జాతీయ రహదారి, సచివాలయాలు, ఆర్‌బికె, జగనన్న కాలనీ ఏర్పాటు చేశామన్నారు. అలాగే అనేక రోడ్లు, డ్రైన్లు నిర్మించామన్నారు. తాగునీటి వసతి కల్పించామన్నారు. ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందించామన్నారు. నియోజకవర్గంలో 17 వేల ఇళ్ల మంజూరు చేయించామని వివరించారు. రెండువేల బోర్లు ఉచితంగా వేశామన్నారు. దాదాపు 17 వేల ఇంటి పట్టాలిచ్చామన్నారు. పేరూరు డ్యాంకు నీళ్లు, 1350 మెగా ఒట్ల సోలార్ పవర్ ప్రాజెక్టులను తెచ్చుకున్నామన్నారు. రామగిరి బంగారు పనులు తెరిపిస్తున్నామన్నారు. ఇప్పటికే 6 వేలమందికి ఉపాధి అవకాశాలు కల్పించామని, 10 వేలమంది పాడి రైతులకు మార్జిన్ మనీ లేకుండా గేదెలిప్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలమూరు జగనన్న కాలని పక్కన మహిళకు ఉపాధి కల్పించేందుకు గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటుకు 11.50 ఎకరాల భూములు కేటాయించాం. రాప్తాడు మండలంలో ప్రతి ఎకరాకు నీటిని ఇచ్చేందుకు తోపుదుర్తి రిజర్వాయర్‌ను నిర్మించుకుంటున్నట్లు వివరించారు. ఆయా అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో వైసిపికి ఓటు వేయాలని కోరారు.

సిఎం జగన్‌ను కలిసిన రమేష్ గౌడ్

సిఎం జగన్‌తో రమేష్‌గౌడ్

అనంతపురం కలెక్టరేట్ : సిఎం గజన్‌ను వైసిపి బిసి సెల్ రాయలసీమ కోఆర్డినేటర్ బీసీ రమేష్‌గౌడ్ తాడిపత్రి సభలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి వైసిపి గెలుపునకు కృషి చేస్తున్నారని తెలిపారు. 2024లో వైసిపి జెండా ఎగురవేసేందుకు బిసిలు సిద్ధంగా ఉన్నారని వివరించారు.

డ్రైవర్ అనుమానాస్పద మృతి

గుత్తి : మండల పరిధిలోని ఎంగిలిబండ గ్రామ శివారులో ఆగి ఉన్న ఐచర్ వాహనంలో అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఓ డ్రైవర్ మతదేహాన్ని పోలీసులు ఆదివారం స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కర్నాటక రాష్ట్రం బళ్లారికి చెందిన మహమ్మద్ రఫీక్ (58) ఐచర్ వాహన డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగించేవాడు. ఈక్రమంలో మూడురోజుల క్రితం బళ్లారి నుంచి లోడు తీసుకుని తాడిపత్రికి వెళ్లాడు. అప్పటి నుంచి మహమ్మద్ రఫీక్ ఫోన్ లిఫ్ట్ చేయకపోవడంతో కుటుంబ సభ్యులు బళ్లారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జీపిఎస్ టవర్ లొకేషన్ ఆధారంగా అతడి ఫోన్ గుత్తి మండలం ఎంగిలిబండ గ్రామ శివారులో 67వ నంబర్ జాతీయ రహదారి పక్కన ఉన్నట్లు బళ్లారి పోలీసులు తెలిపారు. దీంతో మహమ్మద్ రఫీక్ కుటుంబ సభ్యులు గుత్తి పోలీసులకు సమాచారం ఇచ్చారు. మహమ్మద్ రఫీక్ ఆచూకీ కోసం గాలించగా మతదేహం ఐచర్ వాహనంలో ఉన్నట్లు గుర్తించారు. రఫీక్ కొన్ని రోజులుగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుండే వాడని, ఈనేపథ్యంలోనే తాడిపత్రికి వెళ్లి అన్లోడ్ చేసి వస్తూ అస్వస్థతకు గురై వాహనాన్ని రోడ్డు పక్కన ఆపి మృతి చెంది ఉండొచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేశారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ బి.నబీరసూల్, హెడ్ కానిస్టేబుల్ హనుమంతప్ప పరిశీలించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోండి

జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

ప్రజాశక్తి-వజ్రకరూరు

ఎన్నికల విధులు నిర్వహించనున్న సిబ్బంది పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ సూచించారు. ఆదివారం ఉరవకొండలోని కరిబసవస్వామి ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల విధులకు హాజరయ్యే సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ కోసం ఫారం 12 అప్లికేషన్లను పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రంలో 1వతేదీలోపు సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అంతకుముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను ఏవిధంగా ఉపయోగించాలనే విషయాలపై కేతన్‌గార్గ్ శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల నమోదు అధికారిణి శిరీషా, ఉరవకొండ, కూడేరు తహశీల్దార్లు శ్రీనివాసులు, రత్నరాధిక, తదితరులు పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వంకదారు వెంకటకృష్ణ

ఎమ్మెల్యే అభ్యర్థి అనంత వెంకటరామిరెడ్డిని సన్మానిస్తున్న వెంకటకృష్ణ

ప్రజాశక్తి-అనంతపురం

టిడిపి అనంతపురం పార్లమెంట్ వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి, మాజీ కార్పొరేటర్ వంకదారు వెంకటకృష్ణ ఆదివారం వైసిపిలో చేరారు. ఈమేరకు ఎమ్మెల్యే అభ్యర్థి అనంత తన స్వగృహంలో వైసిపి కండువా కప్పి ఆహ్వానించారు. ఈయనతోపాటు ప్రముఖ వ్యాపారవేత్త, ఆర్యవైశ్య నాయకులు చిందనూరు నగేష్ కూడా వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి విజయం కోసం పని చేయాలని కోరారు. జగన్ నేతృత్వంలోనే బడుగు, బలహీన వర్గాలకు మంచి జరుగుతుందన్నారు. అనంత వెంకటరామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గల శ్రీనివాసులు, శివాలయం ఛైర్మన్ కలవల సతీష్, మార్కెట్ యార్డు డైరెక్టర్ భానుకోట రమేష్, మచ్చ మధు, సిరుగుప్ప వెంకటేష్, తల్లం మురళి, సుంకు రమేష్, కృష్ణం రఘు, ఎస్.వి.సత్యనారాయణ గుప్త, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం హవా కొనసాగిస్తాం

ప్రజాశక్తి-పామిడి

ప్రార్థనల్లో పాల్గొన్న గుమ్మనూరు ఈశ్వర్

వచ్చే ఎన్నికల్లో కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరామ్‌ను గెలిపించి తెలుగుదేశం హవాను కొనసాగిద్దామని జయరామ్ సోదరుడు గుమ్మనూరు మదన్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని 5, 8వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ టిడిపి అధికారంలోకి వస్తే అమలు చేయనున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకప్పుడు పామిడి పట్టణం టిడిపికి కంచుకోట అన్నారు. అదే ఆనవాయితీని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. పామిడిలో ప్రచారంలో తిరుగుతుంటే ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. మీ ఉత్సాహం చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో గుంతకల్లు నియోజకవర్గంలో టిడిపి జెండా ఎగరవేసి చంద్రబాబుకు బహుమతిగా ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని అర్థం అవుతోందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బొమ్మ మోహన్, కరూరు శివ, కొండాపురం లాయర్ ప్రసాద్, కొండాపురం మారుతి, ధనుంజయ, కొట్టాల సూర్య నారాయణ, నీలూరు షేక్షావలి, రియల్ ఎస్టేట్ అసిత్తు, హోటల్ గోవిందు, పురుషోత్తం, సోషల్ మీడియా శివ, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

చర్చిలో ప్రార్థనలు

గుమ్మనూరు జయ రామ్ తనయుడు ఈశ్వర్ పామిడిలోని బైబిల్ మిషన్ చర్చిలో క్రైస్తవులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చి పాదర్ అద్భుతకుమార్ మాట్లాడుతూ గుమ్మనూరు జయరామ్‌ను అందరూ ఆశీర్వదించాలన్నారు. గుమ్మనూరు ఈశ్వర్ మాట్లాడుతూ పవిత్ర బైబిల్, 1 సమూయేలు గ్రంథంలో ఇశ్రాయేలీయులు గెలిచినట్లు గుమ్మనూరు జయరామ్ కూడా జరగబోయే ఎన్నికల్లో గెలుస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ఎవిఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-వజ్రకరూరు

కోచింగ్ సెంటర్ పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను మభ్యపెట్టి రూ.లక్షలు వసూలు చేస్తున్న ఎవిఆర్ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఐసా జిల్లా కార్యదర్శి బి.రాజశేఖర్, ఆర్ఎస్‌యు జిల్లా అధ్యక్షులు భీమేష్ డిమాండ్ చేశారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే ఐఐటి, జెఇఇ, ఒలంపియాడ్, మెడిసిన్ అంటూ గ్రామీణ ప్రాంత తల్లిదండ్రులు, విద్యార్థులను మోసం చేస్తున్నారన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంలో ఎవిఆర్ పాఠశాల ముందంజలో ఉందన్నారు. ప్రభుత్వం కేటాయించిన పాఠ్యాంశాలను కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు వివిధ కోర్సులంటూ అబద్ధపు మాటలు చెబుతూ వసూళ్లకు పాల్పడుతున్నారన్నారు. ఇలాంటి పాఠశాలలపై చర్యలు చేపట్టాలని అనేకమార్లు విద్యార్థి సంఘాలు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేద న్నారు. ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోకపోతే ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు సాయి, చిదానంద్, రజిని, తదితరులు పాల్గొన్నారు.

తాడిపత్రికి తరలిన వైసిపి శ్రేణులు

నార్పల : తాడిపత్రిలో నిర్వహించిన సిఎం జగన్ సభకు ఆదివారం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి వైసిపి శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ఇందులో భాగంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వాహనాల్లో వైసిపి నినాదాలు చేసుకుంటూ వెళ్లారు. వెళ్లిన వారిలో వైసిపి సీనియర్ నాయకులు సత్యనారాయణరెడ్డి, ఎంఐఎంఎస్ రాష్ట్ర డైరెక్టర్ రఘునాథ్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ లోకనాథ్‌రెడ్డి, మొరుసు రమణారెడ్డి, మొరుసు సంజీవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ దిద్దుకుంట కేశవరెడ్డి, మిద్దె కుళ్లాయప్ప, తదితరులు ఉన్నారు.

ఘనంగా జ్యోతుల ఉత్సవం

పెద్దపప్పూరు : మండల పరిధిలోని వరదాయపల్లి గ్రామంలో చౌడేశ్వరి మాత అమ్మవారి జ్యోతుల ఉత్సవాన్ని తొగట వీర క్షత్రియులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తెల్లవారుజాము నుంచి గ్రామోత్సవం నిర్వహించారు. దారి పొడవున అమ్మవారి పాటలు, భజనలు తాండవంతో మారుమోగింది. అమ్మవారికి బలులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

5న ఉచిత కంటి వైద్యశిబిరం

పామిడి : స్థానిక వాసవి కళ్యాణ మండపంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు, ప్రభుత్వ ఆయూష్ సీనియర్ వైద్యాధికారి డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు, అధ్యక్షురాలు డాక్టర్ శాంతిప్రియ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వైద్య శిబిరంలో బెంగళూరు శంకర కంటి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులు పరీక్షలు చేయనున్నట్లు తెలిపారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నృత్యం, వాయిద్యంపై ఉచిత శిక్షణ

అనంతపురం : సంప్రదాయ నృత్యాలు, వాయిద్య సహకారాయలైన వయోలిన్‌పై ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు లలిత కళాపరిషత్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య, కార్యదర్శి పద్మజ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి స్థానిక లలిత కళాపరిషత్ ఆవరణంలో మే ఒకటో తేదీ నుంచి ఉచిత శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సంప్రదాయ నృత్యానికి విజయ్ కుమార్, వయోలిన్, కీబోర్డ్ వాయిద్య సహకారాలకు నందకుమార్ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వీటితోపాటు సాంఘిక పౌరాణిక నాటకాల్లో పాత్రలపై పరిషత్ కళాకారులు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న వారు 1వతేదీలోపు తమపేర్లను పరిషత్తులో గానీ, సెల్..81211 71108, 93909 44502 నెంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని కోరారు.

నేడు నార్పలకు బండారు శ్రావణి

నార్పల : టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణిశ్రీ సోమవారం మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, జిల్లా నాయకులు ఆలం వెంకట నరసానాయుడు, మాజీ ఎంపిటిసి ఆకుల ఆంజనేయులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కావున టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు భారీ ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు

ఉచిత ఖత్నా

అనంతపురం : నగరంలోని గఫూర్ కాలనీలోఉన్న డాక్టర్ అబ్దుల్ రజాక్ గఫూర్ స్వగృహంలో ఆదివారం ఉచిత ఖత్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వాసుపత్రి జనరల్ సర్జన్ డాక్టర్ కె.వి మధుసూదన్ మాట్లాడుతూ డాక్టర్ అబ్దుల్‌రజాక్ గఫూర్ 45ఏళ్ల నుంచి ఉచితంగా ఖత్నా నిర్వహించడం అభినందనీయమన్నారు. అలాగే ఉచిత మెడికల్ క్యాంపులు, గఫూర్ హాస్పిటల్స్, గఫూర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ద్వారా పేదలకు తక్కువ ఫీజులతో వైద్యం, యువతకు ఉపాధి కల్పిస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. డాక్టర్ అబ్దుల్‌రజాక్ గఫూర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే దాదాపు 65 వేల మందికి ఖత్నా చేయించామన్నారు. అనంతరం ఖత్నా చేయించుకున్న వారి కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సద్దాం ఆఫీజ్, ఫారూఖ్, జిలాన్ రాజా, మహబూబ్‌బాషా, షాహుల్, షబ్బీర్, మల్లి, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘన

ప్రజాశక్తి - గుంతకల్లు

టిడిపి నాయకులు ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించారు. ఆదివారం మధ్యాహ్నం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలోని విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి తమ పార్టీ నాయకులతో కలిసి విశ్రాంత ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. దీంతో విషయం తెలుసుకున్న ఆర్టీసీ అధికారులు అనధికారికంగా ఏర్పాటు చేసుకున్న షెడ్డు కూల్చివేతకు ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద షెడ్డు కూల్చివేతకు సహకరించాలని రెండో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు డిపో మేనేజర్ నారాయణ స్వామి తెలిపారు. ఇదిలా ఉండగా ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగులు ముందుగానే కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకొని టిడిపి నాయకులను ప్రచారానికి ఆహ్వానించినట్లు సమాచారం. ఈసందర్భంగా పూలమాలలు,శాలువాలు వేయడమే కాకుండా బాణసంచా పేలుస్తూ ఆహ్వానించడంతో బస్టాండులో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది ఈ విషయాన్ని డిపో మేనేజర్ నారాయణ స్వామి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రీజనల్ మేనేజర్ ఆదేశాలతో షెడ్డు కూల్చివేతకు ఆదేశాలు జారీ చేశారు. ఇదిలా ఉండగా షెడ్డు కూల్చివేతను టిడిపి నాయకులు అడ్డుకుని తమకు అండగా నిలిచారని విశ్రాంత ఉద్యోగులు మీడియా ముఖంగా వారికి కతజ్ఞతలు చెప్పడం కొసమెరుపు. అంతేకాకుండా టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి ఆదివారం పలు చర్చిలలోకి వెళ్లి పాస్టర్ల సమక్షంలో ప్రార్థనా మందిరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించి ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారని పలువురు ఆరోపిస్తున్నారు.

ఓటు హక్కు వినియోగంపై కలెక్టరేట్‌లో సంతకాల ప్రచారం

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

స్వీప్ యాక్టివిటీలో భాగంగా అనంతపురం కలెక్టరేట్‌లో ఓటు హక్కు వినియోగంపై చేపడుతున్న సంతకాల ప్రచారం కార్యక్రమం ఆదివారం కొనసాగింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన భారీ ఫ్లెక్సీపై గుంతకల్లు, తాడిపత్రి, సింగనమల, అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్ మనీష్ సింగ్, అనంతపురం పార్లమెంటు నియోజకవర్గం, జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన ఎన్నికల జనరల్ అబ్జర్వర్ సి.అజయ్ నాథ్, అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించిన పోలీస్ అబ్జర్వర్ రవి కుమార్‌లు సంతకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. 'నేను భారతదేశపు ఓటరునైనందుకు గర్విస్తున్నాను, లోక్ సభ, ఆంధ్రప్రదేశ్ శాసనసభ సాధారణ ఎన్నికలలో ఎలాంటి బెదిరింపులు, ప్రలోభాలకు గురికాకుండా ఓటు వేస్తానని ప్రతిజ్ఞ చేస్తున్నాను' అంటూ ప్రతి ఒక్కరూ సంతకాల సేకరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్ కుమార్ ఓటు హక్కు వినియోగంపై చేపడుతున్న సంతకాల ప్రచారం గురించి తెలియజేసి ఎన్నికల సాధారణ పరిశీలకులు చేత సంతకాలు చేయించారు. అనంతరం ఐ ఓట్ ఫర్ ష్యూర్ అంటూ స్వీప్ యాక్టివిటీలో భాగంగా చేపట్టిన కార్యక్రమంలో సాధారణ ఎన్నికల్లో భాగంగా మే 13వ తేదీన సోమవారం జరిగే పోలింగ్లో పాల్గొంటామని, దఢమైన ప్రజాస్వామ్యానికి తప్పనిసరిగా ఓటు వేద్దామని, ప్రజాస్వామ్య సౌధాన్ని నిర్మిద్దామని ఎన్నికల సాధారణ పరిశీలకులు పేర్కొంటూ సెల్ఫీ దిగారు. ఈ సందర్భంగా ఎన్నికల మస్కెట్ ను వారు తిలకించారు. అంతకుముందు కలెక్టరేట్లోని జిల్లా ఎక్స్పెండిచర్ మానిటరింగ్ సెల్ ను వారు పరిశీలించారు. అనంతరం మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) కేంద్రాన్ని ఎన్నికల పరిశీలకులు పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేశారు. ఎంసిఎంసి నుంచి పకడ్బందీగా మానిటరింగ్ ఉండాలని ఎన్నికల పరిశీలకులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో వైఖోమ్ నిదియా దేవి, నగర పాలక సంస్థ కమిషనర్ మేఘ స్వరూప్, అసిస్టెంట్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైసిపి మేనిఫెస్టోలో మైనార్టీలకు స్థానం ఎక్కడ : టిడిపి

ప్రజాశక్తి - అనంతపురం కలెక్టరేట్

ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోలో మైనార్టీలకు స్థానం ఎక్కడ ఉందో వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని తెలుగుదేశం పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు సాలార్ బాషా, స్టేట్ మైనార్టీ అధికార ప్రతినిధి ఫిరోజ్ అహ్మద్, కార్పొరేటర్ బాబా ఫక్రుద్దీన్ ప్రశ్నించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ రెడ్డి మైనార్టీల ద్రోహిగా మారారన్నారు. గత ఎన్నికల్లో మైనార్టీలు మూకుమ్మడిగా జగన్‌కు ఓటు వేశారని, ఆ పాపానికి ఎన్నో సంక్షేమ పథకాలు ఎత్తివేశారని విమర్శించారు. మైనార్టీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చిన పార్టీ టిడిపినే అని అన్నారు. అనేక మంది మైనార్టీలను ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా చేశారని గుర్తు చేవారు. మైనార్టీలను ఆదరించే పార్టీనే గెలిపిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎస్.ఎం.బాషా, మాజీ ఎంపీపీ ఇస్మాయిల్, నారా లోకేష్ వాలంటరీ ఆర్గనైజేషన్ కన్వీనర్ ఖాసీం పాల్గొన్నారు.

మిస్సింగ్ డాక్యుమెంట్

సత్య సాయి జిల్లా బత్తలపల్లి మండలం బత్తలపల్లి గ్రామంలో ఉన్న షేక్ మౌలా సాబ్ S/o కాసిం సాబ్ అను వ్యక్తి జిరాక్స్ షాపులో ఇంటి పత్రాలలో మొదటి పేజీ మిస్ అయింది. డాక్యుమెంట్ నెంబర్ Y138890. RC.No.3931/2010 అను డాక్యుమెంటు మిస్ అయింది. కావున ఈ పత్రము దొరికిన యెడల ఈ నెంబర్కి ఫోన్ చేయాల్సిందిగా కోరుచున్నాము 9100600601.

టిడిపిలో చేరిన 12వ వార్డు కౌన్సిలర్

హిందూపురం : మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ సమక్షంలో 12వ వార్డు వైసిపి కౌన్సిలర్ రహమత్‌బి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈమెకు షేక్ మహమ్మద్ ఇక్బాల్ పార్టీ కండువ వేసి ఆహ్వానించారు.

బాలయ్యను ఆశీర్వదించండి

ప్రజాశక్తి-హిందూపురం

హిందూపురం అసెంబ్లీ అభ్యర్థి సినీనటుడు నందమూరి బాలకృష్ణ భార్య వసుంధర, ఆయన సోదరి లోకేశ్వరి, అల్లుడు శ్రీనివాస్ ఆదివారం పట్టణంలో కొల్లకుంట, కొట్నూరు, త్యాగరాజ్ నగర్ తదితర ప్రాంతాలలో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు రోడ్ షో నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వసుంధర మాట్లాడుతు టిడిపి ఆవిర్భావం నుంచి ఈ ప్రాంత ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదరిస్తున్నారన్నారు. వృద్ధులకు పింఛన్లు, మహిళల రుణాలు, రైతు రుణాలు మాఫీచేయడం టిడిపికే సాధ్యమైందన్నారు. బాలయ్య స్థానికుడు కాదని కొంతమంది ప్రచారం చేయడం మంచిది కాదన్నారు. ప్రజాసేవ చేయడానికి స్థానికుడే కానక్కర లేదన్నారు. సమస్యలను పరిష్కరించగల వ్యక్తి అయితే చాలన్నారు. ప్రజలకోసం బాలయ్య ఎల్లవేలల అండగా ఉంటారన్నారు. ప్రధాన సమస్యలన్నింటిని ఇప్పటికే పరిష్కరించారన్నారు. 2019లో ఎన్నికల్లో అధికారంలో లేక పోయినప్పటికి, సొంత నిధులతో అభివృద్ధి పనులు చేయడంతో పాటు సంక్షేమ పథకాలను కొనసాగించారన్నారు. వైసిపి ప్రభుత్వం అన్నా క్యాంటీన్ ను మూసి వేస్తే బాలకృష్ణ వెంటనే అన్నా క్యాంటీన్ ప్రారంభించి రోజుకు 400 మందికి భోజనాలను అందించారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, టిడిపి నాయకులు, కార్యకర్తలు, బాలయ్య అభిమానులు పాల్గొన్నారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత

జనరల్ అబ్జర్వర్ అన్బుకుమార్

ప్రజాశక్తి-హిందూపురం

కౌంటింగ్ కేంద్రాలలో నియోజకవర్గాల వారీగా మార్గ సూచికలు(సైనేజ్ బోర్డులు) ఏర్పాటు చేయాలని జిల్లా జనరల్ అబ్జర్వర్ వి. అన్బుకుమార్ అధికారులకు సూచించారు. ఆదివారం లేపాక్షి మండలంలోని నాయనిపల్లి క్రాస్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాలతో పాటు హిందూపురం రూరల్ మండల పరిధిలోని బిట్స్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా సంబంధిత అధికారులకు దశ దిశ నిర్దేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అభిషేక్ కుమార్, పెనుగొండ సబ్ కలెక్టర్, పెనుగొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అపూర్వ భరత్, పుట్టపర్తి ఆర్డీవో, పుట్టపర్తి అసెంబ్లీ రిటర్నింగ్ అధికారి భాగ్య రేఖ, తహశీల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

పేకాట జూదరుల అరెస్ట్

రొద్దం : మండలంలోని చోలేమర్రి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు. అందిన సమాచారం మేరకు ఎస్ఐ వలిబాషా పోలీసు సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి చేసి జూదరులను అరెస్టు చేశారు. ఆరి నుంచి రూ. 19,020 నగదు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎస్ఐ మాట్లాడుతూ మండలంలో ఎక్కడైనా జూదం, మట్కా ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే సమాచారం ఇవ్వాలని, వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. దాడుల్లో ఎస్ఐతో పాటు పోలీసులు పాల్గొన్నారు.

బొగ్గు లారీ దగ్ధం..

కదిరి అర్బన్ : మున్సిపాలిటీ పరిధిలోని కవిలేపల్లి సమీపంలో ఆదివారం బొగ్గు లారీలో ఉన్నపళంగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన డ్రైవర్ లారీ నుంచి దిగి ప్రాణాలు కాపాడుకున్నారు. ఆ లారీ తమిళనాడు నుంచి కర్నాటకలోని బళ్లారికి బొగ్గు లోడుతో వెళ్తోంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో డ్రైవర్ అప్రమత్తమై ప్రాణాలు కాపాడుకున్నారు. స్థానికులు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపక శాఖ అధికారులు వెంటనే సంఘటనా స్థలానికి వెళ్లి మంటలను ఆర్పారు. ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే బొగ్గు లారీ మాత్రం పూర్తిగా ఖాళీ బూడిదైంది.

గుర్తుతెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి

ప్రజాశక్తి-చెన్నేకొత్తపల్లి

మండలంలోని జాతీయ రహదారి పక్కన కోన రోడ్డులో ఉన్న రైల్వే ట్రాక్ బ్రిడ్జి 153/200 కిలోమీటరు వద్ద బ్రిడ్జి కింద హంద్రీనీవా వాటర్ కెనాల్‌లో ఉన్న కొద్దిపాటి నీటిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం పడి ఉంది. అతడి వయస్సు 45 - 50 ఏళ్ల మధ్యలో ఉండి, బట్టతల కలిగి ఉన్నాడు. మృతదేహం కుళ్లిన స్థితిలో దుర్వాసన వస్తుందని గుర్తుపట్టేందుకు ఎలాంటి ఆనవాలు లభించలేదన్నారు. చెన్నేకొత్తపల్లి విఆర్ఎ తలారి శ్రీనివాసులు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.

మొదటి పేజీ తరువాయి

తాడిపత్రికి వ్యవసాయకళాశాలనిస్తాం..

అందించే కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ ఐదేళ్లలో రూ.2.70 లక్షల కోట్ల నిధులను నగదు బదిలీ ద్వారా నేరుగా లబ్ధిదారులకు అందజేసామన్నారు. విద్య, వైద్యంలోనూ సమూలమైన మార్పులు తీసుకొచ్చామని వివరించారు. ఆంగ్ల విద్యను అందించడం ద్వారా రాబోయే తరం పూర్తిగా నైపుణ్యవంతంగా మారుతుందని చెప్పారు. ప్రజలకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న వైసిపికి మరోమారు గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. తాడిపత్రి నియోజకవర్గ అభివృద్ధికి అవరమైన అన్ని రకాల చర్యలు తీసుకుంటామని హామీనిచ్చారు. వైసిపి అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి అభ్యర్థన మేరకు ఇక్కడ వ్యవసాయ కళాశాల ఇస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైసిపి ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కూటమి, వైసిపి హామీలు నమ్మొద్దు

చేయడానికి నిధులు ఇస్తారని గుర్తు చేశారు. అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్‌కు పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఓ హోటల్‌లో దోసె వేసి కస్టమర్లకు వడ్డించి ఓట్లు అభ్యర్థించి ఆకట్టుకున్నారు. వృద్ధులు, గ్రామ పెద్దల ఆశీర్వాదాలు పొందుతూ ప్రచారంలో ముందుకు సాగారు.

వైసిపిది ప్రజలను వంచించే మేనిఫెస్టో

స్టేడియంలలో అదనంగా చేసింది ఏమీ లేదన్నారు. అనంతరం రూరల్ పంచాయతీ పరిధిలోని టీవీ టవర్ వద్ద రామకృష్ణ కాలనీలో పర్యటించారు. ఇంటింటికీ వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. స్థానికులు పెద్ద ఎత్తున సమస్యల్ని దగ్గుపాటి దృష్టికి తీసుకొచ్చారు. ఈసందర్భంగా దగ్గుపాటి మాట్లాడుతూ అర్బన్ నియోజకవర్గంలో కనీసం డ్రైనేజీల వంటి చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించలేని దుస్థితిలో ఎమ్మెల్యే ఉన్నారని విమర్శించారు. మరోవైపు జగన్ విడుదల చేసిన మ్యానిఫెస్టో పై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చిన తరువాత అనంతపురంలో ఇండోర్ స్టేడియంలు, పార్కులు అభివృద్ధి చేస్తామని దగ్గుపాటి హామీ ఇచ్చారు.

సంక్షేమ పాలనకు పట్టం కడదాం

అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

పలువురు వైసిపిలో చేరిక

ఉరవకొండకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు వైసిపిలో చేరారు. వీరికి యువజన విభాగం రాయలసీమ జిల్లాల జోనల్ ఇన్‌చార్జి ప్రణయ్‌రెడ్డి కండువాలు కప్పి ఆహ్వానించారు. అంబేద్కర్ నగర్‌కు చెందిన నాగరాజుతోపాటు 10మంది ఎస్సీ కుటుంబాలకు చెందిన సాకే శంకర్, హమాలీ కాలనీ కుళ్లాయప్ప, అంజి, తదితరులు వైసిపిలో చేరారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండే విశ్వన్నను గెలిపించాలి

నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేసే వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి వై.విశ్వేశ్వరరెడ్డిని గెలిపించుకుంటేనే అభివృద్ధి సాధ్యమని ఆయన తనయుడు, యువజన విభాగం రాయలసీమ జిల్లాల జోనల్ ఇన్‌చార్జి వై.ప్రణయ్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఉరవకొండ పట్టణంలోని 1, 3వ వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా 3వ వార్డులో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ లర్పించారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా వై.విశ్వేశ్వరరెడ్డి, అనంతపురం ఎంపీ అభ్యర్థిగా శంకరనారాయణను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అలాగే పట్టణంలోని పాతపేట, కురువగేరి ప్రాంతాల్లో వై.విశ్వేశ్వరరెడ్డి సతీమణి వై. భువనేశ్వరి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ఓటును అభ్యర్థించారు.

ప్రజాశక్తి
www.prajasakti.com
అనంతపురం
సోమవారం 29 ఏప్రిల్ 2024

వైసిపి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వైసిపి నాయకులు

వైసిపి ఎన్నికల ప్రచారం

గుత్తి : మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వైసిపి నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షుడు సిబి.మంజునాథ్‌రెడ్డి, వైసిపి సీనియర్ నాయకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, బళ్లారి రాజ్‌కుమార్‌రెడ్డి, తదితరులు 5, 20వ వార్డుల్లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యేగా వై.వెంకటరామిరెడ్డి, ఎంపీగా ఎం.శంకర్‌నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఖాజాఖాన్, వెంకటరమణ, వి.వరదరాజులు, నాయకులు బి.రమేష్‌రెడ్డి, జీపు రమణ, డిష్ అన్వర్, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

తోపుదుర్తిలో ప్రశాంత పరిస్థితులు : డీఎస్పీ

అనంతపురం క్రైం : ఆత్మకూరు మండలం తోపుదుర్తి గ్రామంలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగలేదని, ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయని అనంతపురం రూరల్ డీఎస్పీ బివి శివారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం రాత్రి తోపుదుర్తిలో చోటు చేసుకున్న సమస్యపై ఎస్ఐ మునీర్‌అహ్మద్‌కు తెలియడంతో వెంటనే సనప గ్రామంలోని పోలీసు పికెట్‌లో ఉన్న కానిస్టేబుళ్లను ఘటనా స్థలానికి పంపారని తెలిపారు. వైసిపి వర్గీయులు తమ ఇళ్ల వద్దకు వచ్చారని టిడిపి పోలీసులకు వివరించారన్నారు. ఏదైనా ఫిర్యాదు రూపంలో ఇస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే ఇంతవరకూ ఎలాంటి ఫిర్యాదూ అందలేదన్నారు. గ్రామంలో ప్రస్తుతం ప్రశాంత పరిస్థితులు నెలకొన్నాయన్నారు.

'కూటమి'దే విజయం : పయ్యావుల

ప్రజాశక్తి-ఉరవకొండ

మాట్లాడుతున్న పయ్యావుల కేశవ్

రాష్ట్రంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అధికారం చేపట్టడం ఖాయమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ అన్నారు. ఆదివారం ఉరవకొండ మండల పరిధిలోని భూదగవి, నెరమెట్ల, వ్యాసాపురం, రాయంపల్లి, వేణుమాకులపల్లి, నింబగల్లు తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంతో పాటు నియోజకవర్గంలో అభివృద్ధి చెందాలంటే టిడిపితోనే సాధ్యమన్నారు రాష్ట్ర ప్రజలను వైసిపి ప్రభుత్వం ఇబ్బందులకు గురి చేసిందన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను పరిష్కరించేందుకు టిడిపి అధినేత చంద్రబాబు కంకణం కట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

సంక్షేమం కావాలంటే టిడిపికి ఓటు వేయాలి

బెలుగుప్ప : రాష్ట్రంలో అభివృద్ధితోపాటు సంక్షేమ కావాలంటే వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేయాలని టిడిపి ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ కుమారుడు విజయ్‌సింహా పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని బెలుగుప్ప, గంగవరం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికీ ఏడాదికి రూ.1,22,000 ఆదాయం ఉంటుందన్నారు. తల్లికి వందనం పేరుతో ఒక్కో విద్యార్థికి రూ.15వేల చొప్పున ఎంతమంది చదివినా తల్లి ఖాతాలకు జమ చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగ భృతి, అన్నదాత పథకం ద్వారా ప్రతి రైతుకూ ఏటా రూ.20వేల ఆర్థికసాయం అందించనున్నట్లు వివరించారు. కావున వచ్చే ఎన్నికల్లో టిడిపికి ఓటు వేసి ఎమ్మెల్యేగా పయ్యావుల కేశవ్, ఎంపీ అభ్యర్థిగా అంబికా లక్ష్మీనారాయణను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ప్రసాద్, మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, విరుపాపల్లి రాధాకృష్ణ, తగ్గుపర్తి రాధాకృష్ణ, తిమ్మప్ప, విజయ్‌కృష్ణ, కంచరాముడు, రామ్మోహన్, వన్నూరు స్వామి, త్రివేదినాయుడు, విజయ్, నక్కలపల్లి వెంకట్రాంరెడ్డి,

చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి

గుమ్మనూరు జయరామ్

వృద్ధుడికి నమస్కరిస్తున్న గుమ్మనూరు జయరామ్

ప్రజాశక్తి-గుత్తి

టిడిపి అధినేత చంద్రబాబుతోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరామ్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని 2, 3, 12, 13వ వార్డుల్లో సోదరుడు నారాయణతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నుంచి పలువురు టిడిపిలో చేరారు. వారికి గుమ్మనూరు జయరామ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం జయరామ్ మాట్లాడుతూ గుత్తిలో తీవ్ర తాగునీటి సమస్య ఉందని, తాము అధికారంలోకి వస్తే తాగునీటి సమస్యను శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. జగన్ పాలనలో ఎపి 20 ఏళ్లు వెనక్కి వెళ్లిందన్నారు. మళ్లీ చంద్రబాబు సీఎం కావడం ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. చంద్రబాబు ప్రకటించిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను మహిళలకు వివరించారు. చంద్రబాబు సీఎం కావడం వల్ల ఉచిత బస్సు ప్రయాణం, మహిళలకు తల్లికి వందనం పేరుతో ప్రతి ఏడాది రూ. 15వేలు, అలాగే ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా, ఎంపీగా అంబిక లక్ష్మీనారాయణను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం మండలంలోని రజాపురం, శ్రీపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు డాక్టర్ హిమబిందు, ఎంకె.చౌదరి, ఎన్.కేశవనాయుడు, టిడిపి మండల కన్వీనర్ బర్దివలి, మాజీ ఎంపిపి వీరేష్, నాయకులు పి.నారాయణస్వామి, పి.రవితేజ, దిలా శీనా, పిల్లెల్లి కృష్ణయ్య, పి.సుధాకర్, పి.ప్రభాకర్, బోయ వేణు, ఎస్ఎం.బాషా, జక్కలచెరువు గోవిందు, ప్రతాప్, జి.సుంకన్న, నగదాని సత్య, జనసేన నాయకులు పాటిల్ సురేష్, చిన్న వెంకటేశులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

విజయానికి కార్యకర్త వ్యూహకర్త..!

ఎన్నికల వేడి సమీపించగానే ముఖ్యనాయకులంతా తమ వ్యూహాలతో పోరుకు సిద్ధమయ్యారు. గెలుపు దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. అయితే అభ్యర్థి ప్రచారం చేస్తున్నా కింద స్థాయిలో ప్రణాళిక రచనలో కార్యకర్తలదే కీలక పాత్ర అన్ని చెప్పాలి. ఏ పార్టీకైనా కార్యకర్తలే మూలస్తంభాలు అని చెబుతుంటారు. అభ్యర్థులకు అండదండలు అందించే కీలక బాధ్యత దగ్గర నుంచి ప్రచార సారథ్యానికి ఊతమందించే పనివరకు అన్ని వారి చేతుల మీదుగా జరగాల్సిందే. అభ్యర్థుల్లో వినయ, విధేయ కార్యకర్తలదే ప్రధాన భూమిక. తమ నాయకుడు గెలిచినప్పుడు సంబరాలు చేసుకోవటంతోపాటు, ఓడిపోతే ఓదార్చే పనిని కూడా వారే చేపడుతారు.

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

- ప్రచారంలో ప్రధాన భూమిక
- సమాలోచనల్లో ఎత్తుకు పైఎత్తులు
- తమ నాయకుని గెలుపు కోసం కృషి

సమాలోచనలు.. మంతనాలు..

అన్ని పార్టీల నాయకులు వారి కార్యకర్తలతో సమాలోచనలు చేస్తున్నారు. ఏ గ్రామంలో ఎలాంటి ప్రచారాస్త్రాలు ఉపయోగించాలి, ఏ వర్గాన్ని ఎలా ఆకట్టుకోవాలన్న విషయాల గురించి తెలుసుకుంటున్నారు. దీనికి ప్రధాన సమాచార వనరు కార్యకర్తలే. వివిధ వర్గాల సమాచారం తెలుసుకుని తమ నేతలకు ఆ వివరాలను ఎప్పటికప్పుడు అందిస్తున్నారు. పార్టీ ఎక్కడ కీలకంగా ఉంది. ఎక్కడ ఢీలా పడింది. అనే విషయాలు వారే వివరిస్తున్నారు. ప్రచారానికి అవసరమైన ఏర్పాట్ల దగ్గర నుంచి ప్రతి చిన్న అంశాన్ని ముఖ్యంగా భావించి అభ్యర్థి విజయానికి కృషి చేస్తున్నారు.

నిత్య శ్రామికులు వీరే

ఎన్నికలు పూర్తయ్యే వరకు కార్యకర్తలు నిత్య శ్రామికులుగా ఉంటారు. అభ్యర్థుల తరపున ప్రచారంలో పాల్గొనే వారికి అల్పాహారం, భోజనం వంటి సదుపాయాలను సమకూరుస్తున్నారు. వాహనాల ఏర్పాట్లు, సమావేశాలన్నింటికీ వారే బాధ్యత తీసుకుంటారు. అందుకే ముఖ్యనేతలు రోడ్డు షోలు, భారీ ప్రదర్శనలు, ఏర్పాటు చేసేందుకు కార్యకర్తలంతా చర్చిస్తుంటారు. వారిచ్చిన సమాచారం ద్వారానే కార్యక్రమాలు జరుగుతంటాయి. తమ ప్రాధాన్యాన్ని గుర్తించటం లేదన్న భావంతో నేతలపై కొందరు ముఖ్యకార్యకర్తలు కినుక వహిస్తున్న సందర్భాలుంటాయి. ఈ సమయంలో ముఖ్య నాయకులతో పాటు తోటి కార్యకర్తలు సైతం అసంతృప్త నేతలతో మాట్లాడుతారు. ఎలాగైనా తమ నాయకున్ని గెలిపించుకోవాలని చెప్పి ప్రచారంలోకి తీసుకెళ్తారు. మొత్తం మీద ఎన్నికల్లో నాయకుని గెలుపుకోసం కార్యకర్తలు కృషి ప్రథమ భాగంలో ఉంటుంది.

వైసిపిలో చేరిన శివబాల

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సమక్ష్యంలో టిడిపి సీనియర్ నాయకురాలు కురబ బిల్లే శివబాల వైఎసిపిలో చేరారు. తాడిపత్రి ప్రచార సభలో హాజరైన జగన్‌కు ఆమెకు వైసిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి రాజకీయ భవిష్యత్‌కు భరోసా ఇచ్చారు. టిడిపిలో తమ కుటుంబానికి జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. పార్టీలో సముచిత స్థానం ఉంటుందని హామి ఇచ్చారు. ఆమెతో పాటు మాజీ కార్పొరేటర్ త్రిలోక్‌నాథ్, రాష్ట్ర కురువ సంఘం యూత్ అధ్యక్షులు బిల్లే లింగ ప్రసాద్, బిల్లే గోపి అరుణ్ తదితరులు పార్టీలో చేరారు.

జగన్‌తో మాట్లాడుతున్న శివబాల

ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపుతా..

కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి

ఎన్నికల ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, వామపక్షాల నాయకులు

ప్రజాశక్తి-ఉరవకొండ

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఒక్క అవకాశం ఇచ్చి ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై.మధుసూదన్‌రెడ్డి అభ్యర్థించారు. ఆదివారం విడపనకల్ మండల పరిధిలోని వేల్పుమడుగు, మల్లాపురం గ్రామాల్లో వామపక్షాల నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజలతో మమేకమై సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను నిర్లక్ష్యం చేసిందన్నారు. సర్పంచులకు నిధులు ఇవ్వకపోవడంతో అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందన్నారు. ఈనేపథ్యంలో ప్రజా సమస్యలు తీర్చాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. నన్ను గెలిపించిన తర్వాత మీ సమస్యలు రెండేళ్లలో తీర్చకపోతే ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి రాజీనామా చేసి ప్రజలతో కలిసి పోరాడుతానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎపికి పదేళ్లు ప్రత్యేక హోదా, ఉపాధి కూలీలకు రూ.400 కూలి పెంచుతామని, మహాలక్ష్మి పథకం కింద ఇంటిలో ఒక మహిళకు సంవత్సరానికి రూ.లక్ష, రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని, రైతుకు పంట గిట్టుబాటు ధర కల్పిస్తామని, కెజి నుంచి పిజి వరకూ ఉచిత విద్యను అందిస్తామన్నారు. కాగా ఉరవకొండ మండల పరిధిలోని వ్యాసాపురం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వై.మధుసూదన్‌రెడ్డి వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. పార్టీలో చేరిన గోవిందప్ప, మల్లప్ప, వన్నూరుస్వామి, తిప్పన్న, హనుమంతప్ప, గంగిరెడ్డి, ఎర్రిస్వామి, సురేష్, రాజు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రంగారెడ్డి, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మల్లికార్జున, సహాయ కార్యదర్శి చెన్నారాయుడు, కాంగ్రెస్ నాయకులు సీనా పాల్గొన్నారు.

ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

శాంతియుతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్నిచర్యలు తీసుకోవాలని అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గ ఎన్నికల పోలీస్ అబ్జర్వర్ రవికుమార్ అన్నారు. ఆదివారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో జిల్లా ఎలక్షన్ మేనేజ్‌మెంట్ ప్లాన్ (డిఈఎంపి)పై రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వి.వినోద్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తాము భావిస్తున్నామన్నారు. ఎన్నికల కోసం సజావుగా ఏర్పాట్లు జరిగాయన్నారు. ఎన్నికల నిర్వహణలో సీరియస్ నెస్ అధికారులంతా గుర్తించాలని, అధికారులు, పోలీసుల మధ్య సమన్వయం చాలా ముఖ్యమైనదన్నారు. జిల్లాలో చిన్న చిన్న సమస్యలను ముందుగానే గుర్తించి వాటిని తమ దష్టికి తీసుకురావాలన్నారు. ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని, ఎన్నికల నిర్వహణలో అధికారులకు నమ్మకం ఉండాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంల తరలింపులో పోలింగ్ అధికారుల సన్నద్ధత కీలకమన్నారు.

'తోపుదుర్తి'ని ఆశీర్వదించండి

తోపుదుర్తి మనోరమ

ప్రజాశక్తి-ఆత్మకూరు

నియోజకవర్గంలో ప్రశాంత పరిస్థితులు తీసుకురావడంతోపాటు ఎంతో అభివృద్ధి చేసిన వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని ఆయన సతీమణి మనోరమ కోరారు. ఆదివారం అనంతపురం రూరల్ మండలం పాపంపేట పంచాయతీ పరిధిలో ఉన్న విద్యారణ్య నగర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా పేద, బడుగు, బలహీన వర్గాలు అభివృద్ధి చెందాయన్నారు. ముఖ్యంగా ప్రకాష్‌రెడ్డి ఎమ్మెల్యే అయిన తర్వాత రాప్తాడు నియోజకవర్గం పూర్తి ప్రశాంతంగా ఉందన్నారు. ఈ విషయాన్ని ప్రతిపక్ష పార్టీల నాయకులు, కార్యకర్తలు, వారి కుటుంబ సభ్యులు అనేక సందర్భాల్లో చెప్పారని గుర్తు చేశారు. మళ్లీ అలాంటి పాలన రావాలంటే జగన్ సిఎంగా, తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఎమ్మెల్యేగా, బోయ శాంతమ్మను ఎంపీగా ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఛైర్మన్లు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు కరపత్రం అందజేస్తున్న సతీమణి మనోరమ

హిందూపురం పార్లమెంటు స్థానంలో హేమాహేమీల ప్రాతినిధ్యం

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

హిందూపురం పార్లమెంటు స్థానం నుంచి హేమాహేమీలు ప్రాతినిధ్యం వహించారు. ఎక్కువగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులే ఎంపీలుగా ఉన్నారు. ఇందులో మాజీ రాష్ట్రపతి నీలం సంజీవరెడ్డి కూడా ఇక్కడ నుంచే పార్లమెంటుకు వెళ్లారు. 1957లో హిందూపురం పార్లమెంటు స్థానం ఏర్పడింది. 1952లో పెనుకొండ నియోజకవర్గం ఉండేది. అప్పట్లో జరిగిన ఎంపీ ఎన్నికల్లో ప్రజా పార్టీ తరపున పోటీ చేసిన కె.ఎస్.రామాచారి ఎంపీగా గెలుపొందారు. 1957లో హిందూపురం పార్లమెంటు స్థానం ఏర్పడగా అప్పుడు జాతీయ కాంగ్రెస్ పార్టీ తరపున కె.వి రామకృష్ణారెడ్డి ఎంపీగా గెలిచారు. 1962-67లో తిరిగి రామకృష్ణారెడ్డి కాంగ్రెస్ తరపున ఎంపీ అయ్యారు. 1967-71 వరకూ కాంగ్రెస్ ఎంపీగా నీలం సంజీవరెడ్డి ప్రాతినిత్యం వహించారు. 1971-77 పాముదుర్తి భయపరెడ్డి ఎంపీగా ప్రాతినిధ్యం వహించారు వరసగా ఆయన 1977-80, 1980-84 లో కూడా ఎంపికయ్యారు. మూడుసార్లు వరుసగా ఆయన ప్రాతినిధ్యం వహించారు. టిడిపి ఆవిర్భావంతో 1984లో కె. రామచంద్రారెడ్డి టిడిపి తరపున ఎంపీ అయ్యారు. 1991లో సానిపల్లి గంగాధర్ కాంగ్రెస్ ఎంపీగా ఎన్నికయ్యారు. 1996 తిరిగి కె.రామచంద్రారెడ్డి టిడిపి తరపున గెలుపొందారు. 1998లో సానిపల్లి గంగాధర్ కాంగ్రెస్ తరపున రెండవసారి గెలుపొందారు. 1999లో టిడిపి తరపున బి.కె.పార్థసారథి ఎంపీగా ఎంపికయ్యారు. 2004లో కాంగ్రెస్ నుంచి నిజాముద్దీన్ గెలుపొందారు. 2009లో టిడిపి తరపున నిమ్మల కిష్టప్ప ఎన్నికయ్యారు. 2014లో కిష్టప్ప రెండవసారి ఎంపీగా టిడిపి తరపున ఎన్నికయ్యారు. 2019లో వైసీపీ ఎంపీగా గోరంట్లమాధవ్ ఎన్నికయ్యారు. 2024 ప్రస్తుత ఎన్నికలలో ఏ పార్టీ అభ్యర్థి ఎంపీగా ఎన్నికవుతారో జూన్ 4న తెలియనుంది.

రజాక్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న జనసేన జిల్లా అధ్యక్షులు వరుణ్

జనసేనలోకి విశ్రాంత ఎఎస్పీ రజాక్

ప్రజాశక్తి-అనంతపురం

జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలకు ఆకర్షితుడై విశ్రాంత ఎఎస్పీ రజాక్ జనసేనలో చేరారు. ఈమేరకు ఆదివారం స్థానిక రామ్‌నగర్ జనసేన పార్టీ కార్యాలయంలో విశ్రాంత ఎఎస్పీ రజాక్‌కు జిల్లా అధ్యక్షులు టి.సి.వరుణ్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా టిసి వరుణ్ మాట్లాడుతూ జనసేనలో మైనార్టీలకు సముచిత స్థానం ఉంటుందన్నారు. విశ్రాంత ఎఎస్పీ రజాక్ జనసేన పార్టీలో చేరడం శుభపరిణామమన్నారు. పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని రజాక్ అన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, టిడిపి అనంతపురం నియోజకవర్గ పరిశీలకులు లక్ష్మీనారాయణ, జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి, ఎంసీ.బాలన్న (అడ్వకేట్), జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శులు అవుకు విజయ్‌కుమార్, ముప్పూరి కృష్ణ, నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్, జక్కిరెడ్డి ఆదినారాయణ, నగర ప్రధాన కార్యదర్శులు మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శులు లాల్‌స్వామి, సంపత్, వల్లంశెట్టి వెంకటరమణ, ఆకుల అశోక్, ఖాసీం, నాయకులు రహీంబాషా, హీద్దా, నజీమ్, హరి, వంశీ, విజయ్ రాయల్, ప్రసాద్, గోవర్ధన్, నౌషాద్, వంశీ పాల్గొన్నారు.

మేనిఫెస్టోలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

విలేకరులతో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి

ప్రజాశక్తి-రాయదుర్గం

ఇటీవల సిఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు ఉందని రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి తెలిపారు. ఆదివారం గోవిందరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ జగన్ గత ఎన్నికల ముందు నవరత్నాల పేరిట ఇచ్చిన హామీలను 99శాతం అమలు చేశారన్నారు. అంతేకాక ప్రస్తుత ఎన్నికల తరుణంలో విడుదల చేసిన మేనిఫెస్టోలో అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారన్నారు. అవసరాలకు తగ్గట్టు కొత్త హామీలు అమలు చేస్తారే కానీ మాట తప్పడం ఎన్నడూ లేదన్నారు. జగన్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను తమతోపాటు రాష్ట్ర ప్రజలు స్వాగతిస్తున్నట్లు చెప్పారు. ఐదేళ్ల పాలనలో రెండేళ్లపాటు కరోనా వల్ల రాష్ట్రం సుమారు రూ.60వేల కోట్ల ఆదాయాన్ని కోల్పోయిందన్నారు. అయినప్పటికీ ఇచ్చిన హామీలను అమలు చేశారన్నారు. కాగా చంద్రబాబు గతంలో ఇచ్చిన ఏ ఒక్క హామీనీ అమలు చేసిన చరిత్ర లేదన్నారు. ప్రస్తుతం ఇరుగుపొరుగు రాష్ట్రాల్లో ఇతర పార్టీలు చేసిన వాగ్దానాలను తన మేనిఫెస్టోలో చేర్చి కొత్తగా హామీలను ప్రవేశపెడుతున్నట్లు చెప్పుకుంటున్నారన్నారు. జగన్ ప్రవేశపెట్టిన పథకాల వల్ల రాష్ట్రం విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల్లో గణనీయమైన అభివృద్ధి సాధించిందన్నారు. వాటిని ఇతర రాష్ట్రాలకు చెందిన వారు కూడా ప్రశంసిస్తున్నారన్నారు. కొత్తగా ప్రకటించిన మేనిఫెస్టోలో కూడా అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు, రూ.25వేలలోపు నెలసరి ఆదాయం ఉన్న తాత్కాలిక ఉద్యోగులకు కూడా నవరత్నాలు అమలు చేసేలా నిబంధనలు మార్చారన్నారు. పెన్షన్ ప్రయోజనాన్ని పెంచినట్లు వివరించారు. ఆచరణ యోగ్యమైన వాగ్దానాలు, హామీలను మేనిఫెస్టోలో చేర్చడం పట్ల ప్రజలు ఆకర్షితులై తిరిగి రెండోసారి జగన్‌ను సీఎం చేయడానికి ముందుకొస్తున్నారన్నారు. ఇకపోతే తనకు టిడిపి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ టికెట్ ఇచ్చిన విషయమై ప్రస్తావిస్తూ 2004లో కాలవ శ్రీనివాసులుకు టికెట్ ఇస్తే హులుకుంటప్ప చేతిలో ఓడిపోతారని, తాను చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారన్నారు. అలాగే ఎమ్మెల్సీ టికెట్ ఓడిపోతారని తెలిసి, తనకు పిలిచి టికెట్ ఇచ్చారన్నారు. అయితే తాను కష్టపడి పని చేయడం వల్ల గెలిచానన్నారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ కన్వీనర్ అరవ శివప్ప, గుమ్మగట్ట మండల కన్వీనర్ గౌని లక్ష్మీకాంతరెడ్డి, జడ్పిటిసి మల్లికార్జున, కణేకల్ మాజీ ఎంపిపి రాజగోపాల్‌రెడ్డి, నాయకులు పొరాళు శివ, ఆర్‌టి.లక్ష్మీకాంత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎపి ఎన్నికల నిఘా వేదిక కోఆర్డినేటర్‌గా ఓబులేసు

నియాకమకపత్రాన్ని అందుకుంటున్న నాగమల్లి ఓబులేసు

వజ్రకరూరు : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల కమిషనర్ ఆమోదంతో ఎపి ఎన్నికల నిఘా వేదిక ఉరవకొండ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా జై కిసాన్ ఫౌండేషన్ ఫౌండర్ నాగమల్లి ఓబులేష్ నియమితులయ్యారు. ఈమేరకు అనంతపురంలో జరిగిన సమావేశంలో ఎపి ఎన్నికల నిఘా వేదిక జిల్లా రీజినల్ కోఆర్డినేటర్ నబిరసూల్‌తో నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా బాధ్యతలు అప్పజెప్పినందుకు రీజినల్ కో ఆర్డినేటర్ నబిరసూల్‌కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఉరవకొండ నియోజకవర్గంలోని పలుగ్రామాల్లో ఓటుహక్కు ఆవశ్యకతను తెలియజేస్తూ ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచే ప్రయత్నం చేస్తానన్నారు.

జ్యోతి ప్రసాద్‌నాయక్ సన్మానిస్తున్న సిఐ యతీంద్ర

జెఇఇ మెయిన్స్ విజేతకు సిఐ సన్మానం

ముదిగుబ్బ : మండలంలోని గుడ్డంపల్లితండా గ్రామానికి చెందిన జ్యోతి ప్రసాద్‌నాయక్ ఇటీవల విడుదలైన జెఇఇ మెయిన్స్ పరీక్ష ఫలితాల్లో ఆల్ ఇండియా స్థాయిలో 2,821 ర్యాంక్ సాధించాడు. దీంతో ఆదివారం ఆ విద్యార్థిని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో టౌన్ సిఐ యతీంద్ర సన్మానించారు.

సరిహద్దులో వాహనాల తనిఖీ

లేపాక్షి : మండలంలోని కంచిసముద్రం పంచాయతీ పరిధిలోని కర్నాటక సరిహద్దులో ఆదివారం ఎస్ఐ గోపి ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేపట్టారు. వాహనాల తనిఖీ ప్రక్రియను సిఐ ఈరన్న పర్యవేక్షణ చేశారు. సిఐ, ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కర్నాటక నుంచి మద్యం, ఆధారాలు లేకుండా అధిక మొత్తంలో నగదు తీసుకురాకూడదని తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

బత్తలపల్లి : మండలంలోని గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. ఎస్ఐ ఆదివారం మండలంలోని వేల్పుమడుగు, పోట్లమర్రి గ్రామాల్లో సిబ్బందితో కలిసి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. అలాగే గ్రామాల్లో ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని గొడవలు, బెదిరింపులకు దిగడం ఇతర అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణం ఉండేలా చూసుకోవాలని సూచించారు. పేకాట, మట్కా, మద్యానికి దూరంగా ఉండాలని, మద్యం విక్రయించే వారి సమాచారం ఇవ్వాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నియమాలు పాటించాలని సూచించారు. రౌడీ షీటర్లు, గత కేసుల్లో నిందితులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎఎస్ఐలు తిరుపాలు, సోమశేఖర్‌మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

'సూపర్ సిక్స్'తో పేదలకు లబ్ధి : పల్లె

పుట్టపర్తి : కూటమి ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు పేదల కుటుంబాల్లో వెలుగులు నింపుతాయని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తెలిపారు. ఆయన ఆదివారం బుక్కపట్నం మండలంలోని గసిగవారిపల్లి గ్రామపంచాయతీలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి విధ్వంసక పాలనతో ప్రజలు విసిగి వేసారి పోయారని, జగన్‌ను ఇంటికి పంపేందుకు ఓటర్లు సిద్ధంగా ఉన్నారన్నారు. వైసిపికి మళ్లీ అధికారం ఇస్తే రాష్ట్రం సర్వ నాశనం అవుతుందన్నారు. కూటమి అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని రాబోయే ఎన్నికల్లో కూటమిదే అధికారం అన్నారు. పల్లె వెంట మండల కన్వీనర్ మలిరెడ్డి, నాయకులు శివారెడ్డి, గోపాలపురం ఉన్నారు.

జెవివి ఆధ్వర్యంలో మూర్ఛ వైద్య శిబిరం

సోమందేపల్లి : పెనుకొండ పట్టణంలోని ఘనగిరి పాఠశాలలో ఆదివారం జన విజ్ఞాన వేదిక పెనుకొండ జోన్ కమిటీ ఆధ్వర్యంలో మూర్ఛ వ్యాధి చికిత్సా శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని పరిటాల శ్రీరాములు ప్రభు త్వ డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జయప్ప ప్రారంభించారు. శిబిరంలో 25 మంది వ్యాధిగ్రస్తులకు డాక్టర్ నీలేఖ్య వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో జెవివి జిల్లా కార్యదర్శి హరి, జోన్ అధ్యక్షులు నబి, పెనుకొండ జోన్ ప్రధాన కార్యదర్శి ఇమ్రాన్, సభ్యులు రామన్న(లెక్చరర్), రవి, యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ నీలేఖ్య

వైసిపిది ఆచరణ సాధ్యమైన మేనిఫెస్టో

ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి

ప్రజాశక్తి-బత్తలపల్లి

గత ఎన్నికల్లో మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలన్నీ నెర వేర్చి సిఎం జగన్ ప్రజల మనస్సు లు గెలుచుకున్నారని, ప్రస్తుత ఎన్నికల తరుణంలో ఆ పథకాలకు సొమ్ము పెంచి మేనిఫెస్టో విడుదల చేసి తన నిబద్ధతను చాటుకు న్నారని ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. ఆయన ఆదివారం మండలంలోని లింగారెడ్డి పల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహించా రు. చంద్రబాబు లాగా ఆచరణ సాధ్యం కాని హామీలను ఇచ్చి వంచించే నైజం కాదని, సిఎం జగన్ చెప్పిందే చేస్తాడన్నారు. ఎన్టీఆర్, వైఎస్ఆర్ హయాంలో కిలో బియ్యం రూ. 2లకే ఇవ్వగా చంద్రబాబు కిలో బియ్యం రూ. 5.8 చేసి ప్రజలను మోసం చేశారని గుర్తు చేశారు. చంద్రబాబు పాలనలో కొత్త పింఛను మంజూరే చేయాలంటే ఓ లబ్ధిదారుడు చనిపోతేగానీ ఇంకొకరికి ఇచ్చే పరిస్థితి ఉండేది కాదని గుర్తు చేశారు. 2014 నుంచి 2019 వరకూ చంద్రబాబు ఏమి చేశారో ప్రజలు చూశారన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే కేవలం పచ్చచొక్కా కార్యకర్తలు, నాయకుల కు మాత్రమే పథకాలు ఇస్తారన్నారు. కావున ఎవరు కావాలో ప్రజలే నిర్ణయించు కోవాలని కోరారు. అంతకు ముందు గుర్రం వనజ, గుర్రం శ్రీనివాసరెడ్డి కేతిరెడ్డిపై పూలు వర్షం కురిపిస్తూ ఘనస్వాగతం పలికారు. ఆయన వెంట ఎంపిపి బగ్గిరి త్రివేణి, గొల్లపల్లి రామకృష్ణారెడ్డి, కమతం ఈశ్వరయ్య, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, బయపరెడ్డి, కోటి సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

వైసిపిలో చేరిన వారితో కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బత్తలపల్లి : మండలంలోని లింగారెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం బిజెపి, టిడిపి, జనసేన పార్టీలకు చెందిన పలు కుటుంబాలు వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరారు. చేరిన వారు మాట్లాడుతూ తాము రాష్ట్రంలో, గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి, అందుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైసిపిలో చేరినట్లు తెలిపారు.

ప్రజా సంక్షేమమే వైసిపి లక్ష్యం : మక్బూల్

ప్రజాశక్తి-కదిరి టౌన్

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా వైసిపి పని చేస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ పేర్కొన్నారు. అమలుకు సాధ్యమయ్యే హామీలే ఇస్తానన్న సిఎం జగన్ నేడు రాష్ట్ర ప్రజలకు మరింత మేలు చేకూర్చే విధంగా మేనిఫెస్టోను విడుదల చేశారన్నారు. పట్టణంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాపునేస్తం, ఈబీసీ నేస్తం, వైయస్సార్ చేయూత వంటి పథకాలతో మహిళలకు రెండింత లకు పైగా లబ్ది చేకూరే విధంగా మేనిఫెస్టోను పొందు పోర్చారన్నారు. ఐదేళ్ల పాలనలో లంచాలు లేకుండా వివక్ష చూపకుండా వాలంటరీ వ్యవస్థ ద్వారా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందించిన జగనన్నకు జన్మభూమి కమిటీల ద్వారా సొంతవారికి మాత్రమే లబ్ధి చేకూర్చిన చంద్రబాబుకు మధ్య వ్యత్యాసం గమనించాలని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, సింగిల్ విండో అధ్యక్ష్యుడు జగదీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కొత్త రంగారెడ్డి, జడ్‌పిటిసీ బాలకృష్ణనాయుడు, యువ పారిశ్రామికవేత్త హరీష్‌రెడ్డి, సర్పంచి అంజనమ్మశ్రీరాములు, ఎంపిటిసి షామీర్, వాటర్‌షెడ్ ఛైర్మన్ కృష్ణారెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ జయరాంరెడ్డి పాల్గొన్నారు.

పేదలకు కంటి వెలుగు ప్రసాదించడమే ధ్యేయం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

మాట్లాడుతున్న వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం

పేద ప్రజలకు కంటి వెలుగును ప్రసాదించడమే ధ్యేయమని లయన్స్ క్లబ్ అధ్యక్షులు గూడూరు మోహన దాస్, కార్యదర్శి గూడూరు రాజగోపాల్, కోశాధికారి వేణుగోపాలాచార్యులు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదిఆవరం లయన్స్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వన్ టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ లయన్స్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు పిట్టా వెంకటస్వామి, ఆసుపత్రి ప్రమోటర్ గూడూరు నాగయ్య ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. శిబిరానికి 70 మంది హాజరవగా 36 మందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేశారు. ఎర్రగుంటలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో నిష్ణాతులైన కంటి వైద్య నిపుణులు ఎన్.కిరణ్ కుమార్ కంటి ఆపరేషన్ చేస్తారని తెలిపారు. శిబిరంలో క్యాంపు దాత పళ్లెం వేణుగోపాల్, గోశే రాధాకృష్ణ, సాగా రాధాకృష్ణ, వట్టి శివప్రసాద్, కొత్తపాలెం వెంకటేష్ కుమార్, పుట్లూరు నరసింహులు, నాగేంద్ర, రమేష్‌బాబు పాల్గొన్నారు.

ప్రాచీన సంప్రదాయాలను కాపాడుదాం

ప్రజాశక్తి-కొత్తచెరువురూరల్

కురుబల ప్రాచీన సంప్రదాయాలను ప్రతి ఒక్కరు పాటించాలని కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ సూచించారు. మండలంలోని తలమర్ల గ్రామంలో ఆదివారం కురుబ కుటుంబ సభ్యులు గుడికట్ల సంబరాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. కురుబల ఆరాధ్య దైవాలు తలమర్లప్ప, కనగానపల్లి పెద్దయ్య, గుడ్లూరప్ప పెద్దయ్య, పుల్లయ్య, వీరప్ప ప్రతిమలను ఏర్పాటు చేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సామకోటి మాట్లాడుతూ గ్రామంలో కురుబ కులస్తులు గుడికట్ల సంబరాలు నిర్వహించి కురుబల సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగించడం హర్షణీయమన్నారు. వీరిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని భావితరాలకు తెలియజెప్పాలన్నారు. కార్యక్రమంలో కురుబ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆదినారాయణ, సర్పంచి బిల్లే రత్నమ్మ, కమ్మన్న, ప్రభాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుడికట్ల సంబరంలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి

తలమర్ల గ్రామంలో కురుబ కులస్తులు నిర్వహించిన గుడికట్ల సంబరాల్లో పుట్టపర్తి ఎమ్మెల్యే డి.శ్రీధర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా ఆయన దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయన మాట్లాడుతూ ప్రాచీన సంప్రదాయాలను నేటి తరం వారికి తెలియజెప్పడం అభినందనీ యమన్నారు. కార్యక్రమంలో ఎంపిపి గాయత్రి రెడ్డప్పరెడ్డి, వైసిపి నాయకులు శ్యాంసుందర్‌రెడ్డి, రమణారెడ్డి, కురుబ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్‌రెడ్డి వ్యవహారం నచ్చకే వైసిపికి రాజీనామా

వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి లోచర్ల విజయభాస్కర్ రెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాజీనామా పత్రాన్ని చూపుతున్న విజయభాస్కర్‌రెడ్డి

ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి వ్యవహారం నచ్చనందునే తాను వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు లోచర్ల విజయభాస్కర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆయన ఆదివారం పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ శ్రీధర్‌రెడ్డి తన వ్యవహారాలు, తన కుటుంబ ఆస్తులు పెంచుకోవడమే ధ్యేయంగా పని చేస్తున్నారని నాయకులు, కార్యకర్తలను విస్మరించారన్నారు. జాతీయ రహదారులు ఏర్పాటుకు కృషి చేశానని చెప్పుకుంటున్నాడని, జిల్లాలో జాతీయ రహదారులు ఎక్కడ అవసరమో అక్కడ నిర్మించడానికి కేంద్ర ప్రభుత్వం ఎప్పటి నుంచో ప్రతిపాదన ఉందని ఇందులో శ్రీధర్‌రెడ్డి చేసిందేమీ లేదన్నారు. జిల్లా కేంద్రం తేవడానికి ఎందరో కృషి చేయగా తాను తెచ్చానని చెప్పుకోవడం హాస్యాస్పదమన్నారు. పుట్టపర్తికి శాశ్వత తాగునీటి పథకాన్ని అటాకెక్కించారని మండిపడ్డారు. లోచర్ల పెద్దారెడ్డి విగ్రహం మాయం కావడం తనకు మనస్థాపం కలిగిందని ఇందులో ఎమ్మెల్యే పాత్ర ఉందని విమర్శించారు. తన రాజకీయ జీవితంలో ఎవరికీ తలవంచలేదని, బెదిరింపులకు బెదరలేదన్నారు. శ్రీధర్‌రెడ్డి గెలిస్తే అతడి వందల కోట్లు అప్పు తీర్చుకోవడానికే సమయం సరిపోతుందని ప్రజల బాగోగులు పట్టించుకునే తీరిక ఉండదన్నారు. తాను ఏ పార్టీలోనూ చేరడం లేదని స్వతంత్రంగానే ఉంటూ ప్రజలకు సేవలందిస్తానన్నారు.

టిడిపిని ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తాం

మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్ రాజు

ప్రజాశక్తి-అగళి

ప్రజలకు నమస్కారం చేస్తున్న రాజు, గుండుమల

ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపిని గెలిపిస్తే మడకశిర నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామని ఎమ్మెల్యే అభ్యర్థి ఎంఎస్.రాజు పేర్కొన్నారు. ఆయన ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామితో కలిసి మండలంలోని పి.బ్యాడిగెర పంచాయతీలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ముందుగా వారికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. వారు టిడిపి ప్రకటించిన సూపర్‌సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం చంద్రబాబును సిఎం చేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఎంఎస్ రాజును, ఎంపిగా బికె.పార్థసారథిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వారితో పాటు జడ్పిటిసి ఉమేష్, మండల కన్వీనర్ కుమార్‌స్వామి, నాయకులు ఉన్నారు.

అడ్డుకొన్న మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గీయులు

మండలంలోని ఇరిగేపల్లి పంచాయతీలో ఆదివారం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎంఎస్ రాజు ప్రచార కార్యక్రమాన్ని మాజీ ఎమ్మెల్యే ఈరన్న వర్గీయులు అడ్డుకున్నారు. గుండుమల, ఎంఎస్ రాజు గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. దీంతో కొద్దిసేపు ఉద్రిక్తత ఏర్పడింది.

టిడిపి నాయకుల విస్తృత ప్రచారం

ప్రజాశక్తి-గోరంట్ల

పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మకు మద్దతుగా ఆదివారం ఆ పార్టీ నాయకులు మండలంలోని నర్సంపల్లి పంచాయతీ ఎర్రబల్లి, చింతలపల్లి, బాలన్నగారిపల్లి, బూడిదగడ్డపల్లి గ్రామా ల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్‌సిక్స్ పథకాలను, వైసిపి ప్రభుత్వ అరాచక పాలన, వైఫల్యాలను ప్రజలకు వివరించారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా సవితమ్మ, ఎంపిగా బికె.పార్థసారథిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశా లు వస్తాయన్నారు. రైతులకు ఏటా రూ. 20వేలు, పింఛను రూ, 4వేలు ఇస్తారని వివరించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, దేవా, నరసింహప్ప, అశ్వత్థరెడ్డి, వేణు, జయరాం, శ్రీనివాసులు, నరేంద్ర, కిషోర్, రాజారెడ్డి, నందమోహన్‌రెడ్డి, బాలకృష్ణచౌదరి, భాస్కర్‌రెడ్డి, సుబ్బారెడ్డి, వెంకటరంగారెడ్డి, మరిరెడ్డిపల్లి నరసింహులు పాల్గొన్నారు.

పల్లె సింధూరకు మద్దతుగా ప్రచారం చేస్తున్న రామ్ లక్ష్మణ్

రామ్, లక్ష్మణ్ ఎన్నికల ప్రచారం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు కోవెలగుట్టపల్లి, రాయలవారిపల్లిలో ఆదివారం పుట్టపర్తి యువ నాయకులు రామ్, లక్ష్మణ్ స్థానిక నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికీ వెళ్లి టిడిపి ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. యువతకు ఉద్యోగావకాశాలు, మహిళలకు రక్షణ, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి పుట్టపర్తి ఎమ్మెల్యేగా పల్లె సింధూర రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో 13వ వార్డు టిడిపి నాయకులు కార్యకర్తలు, రామ్, లక్ష్మణ్ అభిమానులు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న దుద్దుకుంట అపర్ణ రెడ్డి

శ్రీధర్‌రెడ్డి తరపున సతీమణి ప్రచారం

ప్రజాశక్తి-పుట్టపర్తి క్రైమ్

పుట్టపర్తి మున్సిపాలిటీలో ఆదివారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తరపున ఆయన సతీమణి అపర్ణరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె పట్టణంలోని సత్యం సర్కిల్ నుంచి ప్రచారం ప్రారంభించి 5, 6, 7, 8, 9 వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఆమె మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిందని, ఎన్నికల్లో మరోకసారి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శ్రీధరెరెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించింది. నియోజకవర్గం అభివృద్ధి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డికే సాధ్యమని, సంక్షేమ పథకాలు, జిల్లా సాధించడంలో ఆయన పాత్ర చాలా ఉందని, మరో మారు ఎమ్మెల్యేగా గెలిపించాలని అభ్యర్థించింది.

టిడిపిని గెలిపించండి

ప్రజాశక్తి-రొద్దం

రాష్ట్ర అభివృద్ధి కోసం టిడిపిని గెలిపించాలని మండల నాయకులు ఓటర్లను అభ్యర్థించారు. కూటమి నాయకులు ఆదివారం మండలంలోని తురకలాపట్నం, పెద్దపల్లి, పాతర్లపల్లి, పెద్దకోడిపల్లి, గ్రామాల్లో పెనుకొండ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, హిందూపురం ఎంపి అభ్యర్థి బికె.పార్థసారధికి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వారు గడప గడపకూ వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి కోసం ప్రతిఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ నరహరి, సుబ్బరత్నమ్మ, చంద్రమౌళి, నరసింహులు, మాజీ ఎంపిపి నరసింహులు, మాధవనాయుడు, అశ్వర్థనారాయణ, తురకలాపట్నం నాగేంద్ర, షణ్ముఖ, హరీష్, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

కదిరిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట

ప్రజాశక్తి-తనకల్లు

కదిరి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. కందికుంట ఆదివారం మండలంలోని కొర్తికోట, తనకల్లు పంచాయతీల్లోని తిరుమలయ్యగారిపల్లి, కొండవెనుకపల్లి, కొర్తికోట, కొక్కంటి, దిగువచక్కవారిపల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. తిరుమలయ్యగారిపల్లిలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్‌రెడ్డి దంపతులు, మస్తాన్ వేర్వేరుగా భారీ గజమాలలతో స్వాగతించారు. అనంతరం ఆయన ఇంటింటికీ వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఆయన మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధే మా నినాదమని, తనను అసెంబ్లీకి పంపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా అన్నారు. అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని, అన్ని చెరువులకు నీరు తీసుకొచ్చి వ్యవసాయ రంగాన్ని పరుగులు పెట్టించే విధంగా ప్రత్యేక చొరవ తీసుకుంటానన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమ న్నారు. ఐదేళ్లలో అన్ని వర్గాల ప్రజలు నష్టపోయారని కూటమి అధికారంలోకి రాగానే అన్ని వర్గాలకు అన్ని రకాలుగా అండగా ఉంటామంటూ భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు బీగం శంకర్ నాయుడు, బడా రాజారెడ్డి, కావడి ప్రవీణ్ కుమార్, ఈశ్వర్ రెడ్డి కోటిరెడ్డి, ఎస్కె మస్తాన్‌వలి, దినకర్ నాయుడు, కుంచ నాగేంద్ర ప్రసాద్ గిరిధర్ నాయుడు, మధుకర్ నాయుడు, రవీంద్రారెడ్డి, మహబూబ్ బాషా, తోట సరోజమ్మ, సోంపాలెం నాగభూషణ, వేమనారాయణ పాల్గొన్నారు.

కందికుంటకు గజమాల వేసి స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

ప్రజల భవిష్యత్తు కోసం టిడిపి గెలవాలి : పల్లె

ప్రజాశక్తి-ఓబులదేవరచెరువు

ప్రజల భవిష్యత్తు కోసం టిడిపి అధినేత చంద్రబాబు సిఎం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆ పార్టీ యువ నేత పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరారెడ్డికి మద్దతుగా ఆదివారం ఆయన అచ్చుమియాపల్లి, నాయనవారిపల్లి, కాటంరెడ్డిపల్లి, కమ్మవారిపల్లి, బొమ్మిరెడ్డిచెరువు, మల్లోల పల్లి, తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. గడప గడపకూ వెళ్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే పల్లె సింధూర రెడ్డిని గెలిపించాలని ఓటర్లను కోరారు. మన పిల్లల భవిష్యత్తుతో పాటు రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపి అధికారంలోకి రావలసిన అవసరం ఉందన్నారు. నియోజక వర్గంలో ఎక్కడ చూసినా భూదందాలు వేధింపులు తట్టుకోలేక ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని గుర్తు చేశారు. అలాంటి పాలనకు స్వస్తి పలకాలంటే వైసిపి అభ్యర్థి శ్రీధర్‌రెడ్డిని చిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు. నియోజకవర్గంలో సాగు, తాగునీరు తీసుకు రావడమే పల్లె సింధూర ప్రధాన ధ్యేయమన్నారు. పరిశ్రమలు ఏర్పాటే లక్ష్యంగా పెట్టుకున్న ట్లు తెలిపారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి ఎమ్మెల్యేగా పల్లె సింధూరారెడ్డిని, ఎంపిగా బికె.పార్థసారధిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన నాయకులు కొండ బయన్న, సతీష్, మండల కన్వీనర్ జయచంద్ర, పీట్ల సుధాకర్, అంజనప్ప, మండోజీ ఆరిఫ్‌ఖాన్, డాక్టర్ జాకీర్ అహ్మద్, షానవాజ్, ఇర్షాద్ పాల్గొన్నారు.

పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

26వ వార్డులో వైసిపిలోకి చేరిన టిడిపి నాయకులు

ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైసిపిలో చేరిన 10వ వార్డు ప్రజలు

వైసిపి ఎన్నికల మేనిఫెస్టో చారిత్రాత్మకం : కేతిరెడ్డి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఎన్నికల మేనిఫెస్టోని భగవద్గీతగా భావించి సిఎం జగన్ ప్రకటించిన మేనిఫెస్టో చారిత్రాత్మక మని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం 26వ వార్డు ఇన్‌ఛార్జి మేడాపురం సూరి అధ్వర్యంలో 40 కుటుంబాలు, గొట్లూరు గ్రామం నుంచి వైసిపి నాయకుడు గొట్లూరు మారుతి ఆధ్వర్యంలో 30 కుటుంబాలు, 10వ వార్డు నుంచి కౌన్సిలర్ పెనుజూరు నాగరాజు, నాయకులు కృష్ణాపురం జమీర్ అహ్మద్, షహీన్నా ఆధ్వర్యంలో ఆరు మైనార్టీ కుటుంబాలు (మొత్తం 84 కుటుంబాలు) వైసిపిలో చేరాయి. వారికి కేతిరెడ్డి వైసిపి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కేతిరెడ్డి మాట్లాడుతూ జగన్ ప్రకటించిన మేనిఫెస్టో ప్రజా సంక్షేమానికి అద్దం పడుతోందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేలా అన్ని వర్గాలకు సమంగా సంక్షేమం అందించేలా ఉందన్నారు. అమ్మఒడి, వైఎస్ఆర్ చేయూత పెంపు, నేతన్ననేస్తం పథకం కొనసాగింపు, రైతుభరోసా, తదితర వాటి ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. 2019లో జగన్ ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ 99 శాతం మేనిఫెస్టోని అమలు చేశారన్నారు. గతంలో చంద్రబాబు పిట్టల దొరగా మారి 600కు పైగా హామీలను గుప్పించి వాటిలో కనీసం 10 శాతం కూడా అమలు చేసిన పాపాన పోలేదన్నారు. ఎన్నికల్లో వైసిపిని అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఇవిఎం, వివి ప్యాట్ల పనితీరుపై అధికారులకు అవగాహన

పుట్టపర్తి రూరల్ : ఈవీఎంలు, వివి ప్యాట్ల వినియోగం, తదితర అంశాలపై ఆదివారం పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈవిఎం కమిషనింగ్, వివి ప్యాట్ సీలింగ్, అడ్రస్ ట్యాగ్, బ్యాలెట్ యూనిట్ సీలింగ్, కంట్రోల్ యూనిట్ సీలింగ్, బ్యాలెట్ పేపర్ సెట్టింగ్, అసెంబ్లీ నియోజకవర్గానికి పింక్ కలర్ బ్యాలెట్, పార్లమెంట్‌కు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్ సెట్టింగ్, తొలుత వివి ప్యాట్ ఆన్ చేయగానే 7 స్లిప్పు వస్తాయని, తదితర విషయాలపై ధర్మవరం ఆర్‌డిఒ, పుట్టపర్తి ఆర్‌డిఒలు తహశీల్దార్లు, అధికారులు, సిబ్బందికి తెలిపారు. కార్యక్రమంలో పుట్టపర్తి తహశీల్దార్ వేణుగోపాల్, బుక్కపట్నం -భారతి, కొత్తచెరువు-కళావతి, నల్లమాడ-నాగభూషణం, అమడగూరు-రామనాథ్‌రెడ్డి, ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ నరసింహులు, ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ పాల్గొన్నారు.

ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మక్బూల్ అహ్మద్

జగన్‌కు అండగా నిలబడదాం

బెంగళూరు తెలుగు వారి ఆత్మీయ సమావేశంలో బిఎస్ మక్బూల్

ప్రజాశక్తి-కదిరి టౌన్

రాష్ట్రాభివృద్ధి కోసం సిఎం జగన్‌కు మనమంద రం తోడుగా నిలబడదామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్.మక్బూల్ పేర్కొన్నారు. కర్నాటక రాజధాని బెంగళూరు నగరంలోని ఎలక్ట్రానిక్ సిటీ దొడ్డతోగూర్‌లో ఆదివారం ఏర్పాటుచేసిన తెలుగు వారి ఆత్మీయ సమావేశానికి మక్బూల్‌తో పాటు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి నెరవేర్చి అమలుకు సాధ్యమయ్యే హామీలే ఇస్తానన్న సిఎం జగన్ ప్రజలు హర్షించే మేనిఫెస్టోని విడుదల చేశారన్నారు. ఏపిలో రాబోయే సార్వత్రిక ఎన్నికలలో బెంగళూరులో నివసించే హిందూపురం పార్లమెంట్ పరిధిలోని తెలుగు వారందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కదిరి నియోజకవర్గం ప్రజలు వలసలు ఆపడమే నా మొదటి కర్తవ్యంగా భావించి మన ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. అందులో భాగంగా నియోజకవర్గంలోని చెరువులన్నిటికీ నీరందించి వ్యవసాయ రంగం ద్వారా రైతులకు మేలు చేకూర్చడమే ధ్యేయంగా పని చేస్తానన్నారు. డిగ్రీలు పూర్తిచేసిన విద్యార్థులకు ఐటి రంగం అందుబాటులోకి తీసుకురావడంతో పాటు మన ప్రాంతంలోనే ఇండస్ట్రియల్స్, గార్మెంట్స్ వంటి కంపెనీలు ఏర్పాటు చేసి నియోజకవర్గ ప్రజలందరికీ ఉపాధి కల్పించడానికి కృషి చేస్తానన్నారు. సమావేశంలో వజ్ర భాస్కర్ రెడ్డి, పూల శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, లింగాల లోకేశ్వర్ రెడ్డి, ప్రణీత్‌రెడ్డి, ఎంజి రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

శ్రీధర్‌రెడ్డికి మద్దతుగా తనయుడి ప్రచారం

ఓబులదేవరచెరువు : ఎన్నికల్లో ప్రజల సంక్షేమం కోరే వైసిపిని గెలిపించుకుందామని పుట్టపర్తి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి తనయుడు కిషన్‌రెడ్డి కోరారు. ఆయన ఆదివారం మండలంలోని సున్నంపల్లి పంచాయతీ పరిధిలోని నందివారిపల్లి, వంచిరెడ్డిపల్లి, ఎస్సీ, బీసీ కాలనీ, మహమ్మదాబాద్ క్రాస్, చౌడేపల్లి, రామయ్యపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ప్రతి గడపకూ వెళ్లి ఆత్మీయంగా పలకరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి పుట్టపర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందిందని ఇంకనూ అభివృద్ధి చెందాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శ్రీధర్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజునాయుడు, టౌన్ కన్వీనర్ కొళ్ల కృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, షామీర్‌బాషా, చెన్నారెడ్డి, తుమ్మల బాబు పాల్గొన్నారు.

సేవ చేసే నాయకులను గెలిపించుకుందాం

పుట్టపర్తి : ప్రజలకు సేవ చేసే నాయకులను గెలిపించుకుందామని వైసిపి నాయకులు రాచరెడ్డి భాస్కర్ రెడ్డి, దుద్దుకుంట శ్రీనివాసరెడ్డి తెలిపారు. వారు బుక్కపట్నంలో బైపాస్ రోడ్డు సమీపంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీధర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలు అందించే ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించుకుందామని తెలిపారు. సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ వైసిపి ప్రభుత్వం చేసిన పథకాలను ప్రజలకు వివరిస్తూ వైసిపి అభ్యర్థులను గెలిపించాలని తెలిపారు. తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమ పథకాలు మరింత చేరువవుతాయన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి శ్రీధర్‌రెడ్డి, సర్పంచి నాగలక్ష్మి రాజు, గోవర్ధన్‌రెడ్డి, పతాంజలి, నాగభూషణం, ఈశ్వర్, పాల్గొన్నారు.

ఓడిసి : ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న కిషన్‌రెడ్డి

పెనుకొండను అభివృద్ధి చేసింది టిడిపినే

ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు బికె.పార్థసారధి, సవితమ్మ

ప్రచార సభలో మాట్లాడుతున్న సవితమ్మ, చిత్రంలో బికె.పార్థసారధి

ప్రజాశక్తి-సోమందేపల్లి

టిడిపి హయాంలోనే పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధి చెందిందని హిందూపురం ఎంపి అభ్యర్థి బికె.పార్థసారధి, ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ పేర్కొన్నారు. వారు ఆదివారం పెనుకొండ మండ లంలోని దుద్దేబండ పంచాయతీలోని గొందిపల్లి, దుద్దేబండ, చంద్రగిరి, గొల్లపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముందుగా వారికి సూర్యనారాయణరెడ్డి, రామకృష్ణ, లక్ష్మినారాయణరెడ్డి, పోతిరెడ్డి, బాబుల్‌రెడ్డి, విశ్వనాథ్ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు మాట్లాడుతూ 2014లో టిడిపి అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో గొల్లపల్లి రిజర్వాయర్‌ను చంద్రబాబు ఆగమేఘాల మీద పూర్తి చేయడంతో పాటు కియా పరిశ్రమను తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేశారన్నారు. కియా పరిశ్రమ రాకతో ఈ ప్రాంతంలో భూముల ధరలకు రెక్కలు వచ్చాయన్నారు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు వచ్చాయన్నారు. నీరు పుష్కలంగా రావడంతో రైతులు పంటలు సాగు చేసుకుంటున్నారన్నారు. అభివృద్ధి సాధకుడు చంద్రబాబు అయితే అభివృద్ధి నిరోధకుడు జగన్ అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మరిన్ని పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు భర్తీ చేస్తామన్నారు. సూపర్ సిక్స్ పథకాలను వివరించారు. ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం మూడింతలు నిత్యావసర ధరలను పెంచి పేదల నడ్డి విరిచిందన్నారు. విద్యుత్, ఆర్టీసీ ఛార్జీలు, నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచేసిందన్నారు. వైసిపి దుర్మార్గ పాలనపై అన్నివర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోందన్నారు. జగన్ అసమర్థ విధానాల కారణంగా రాష్ట్రం పాతికేళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. ఐదేళ్లలో కొత్త పరిశ్రమలను తీసుకురావడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. జగన్ వింత వైఖరి వల్ల రాష్ట్రంలో విదేశీ సంస్థలు పెట్టుబడులు పెట్టాలన్నా భయబ్రాంతులకు గురవుతున్నా రన్నారు. రాష్ట్ర బంగారు భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కురుబ కష్ణమూర్తి, సూర్యనారాయణ, సిద్దయ్య, వెంకటరాముడు, శ్రీనివాసులు, బోయ నాగరాజు, చంద్ర, మంజు, నాగరాజు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే యువతకు ఉజ్వల భవిష్యత్తు

ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర, పల్లె రఘునాథరెడ్డి

యువ సమ్మేళనంలో పాల్గొన్న పల్లె సింధూర, పల్లె రఘునాథరెడ్డి

ప్రజాశక్తి-పుట్టపర్తి

టిడిపి అధికారంలోకి వస్తేనే యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువులోని శ్రీవిద్య కళాశాలలో ఆదివారం 'యువ సమ్మేళనం' నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడు తూ యువత రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఓటు అనే వజ్రాయుధంతో అవినీతి పరులను చిత్తుగా ఓడించి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడని, అధికారంలోకి వస్తే అనేక పరిశ్రమలు స్థాపించి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తారన్నారు. ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వం యువతకు చేసిందేమ లేదన్నారు. చంద్రబాబు హయాంలో పెనుగొండ ప్రాంతానికి కియాతో పాటు అనుబంధ పరిశ్రమలు తేవడంతో జిల్లాలో 30 వేల మందికి పైగా ఉద్యోగావకాశాలు అభించాయన్నారు. వైసిపి ప్రభుత్వం రాకతో ఎన్నో పరిశ్రమలు రాకుండా పోయాయని గుర్తుచేశారు. ఐదేళ్లలో జగన్ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. స్థానిక ఎమ్మెల్యే పుట్టపర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య తీవ్రంగా ఉన్నా ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి సొంత వ్యవసాయ తోటకు నీటిని మళ్లించారని దుయ్యబట్టారు. ఆయన దుద్దుకుంట కాదు దోపిడీ కుంట అన్నారు. ఎన్నడూ లేనివిధంగా భూ మాఫియా, ఇసుక మాఫియా, నీళ్ల దోపిడీ చేసిన ఏకైక వైసిపి ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి అని విమర్శించారు. కావున ఎన్నికల్లో వైసిపిని చిత్తుగా ఓడించాలని ప్రజలను కోరారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా పల్లె సింధూరరెడ్డి, ఎంపిగా బికె.పార్థసారధిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు డిఎన్.మూర్తి, బచ్చు పుల్లయ్య, ఎస్.శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ రామకృష్ణ, టౌన్ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసిపి హయాం కుట్రలు, కుతంత్రాలు, మోసాలమయం

ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్

జగన్ పాలనపై ఛార్జిషీట్ విడుదల చేస్తున్న 'కందికుంట', టిడిపి నాయకులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

వైసిపి హయాంలో కుట్రలు, కుతంత్రాలు, మోసాలు తప్ప ప్రజలకు చేసింది శూన్యమని, రాష్ట్ర ప్రజలను మరోసారి మోసం చేయాలనే ఆలోచనతో 2024 బూటకపు మేనిఫెస్టోను సిఎం జగన్ విడుదల చేశారని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ జగన్ అరాచక పాలనపై ఎన్‌డిఎ కూటమి తరపున ఛార్జిషీట్ విడుదల చేస్తున్నామన్నారు. అరాచక పాలనను అంతముందించడమే కూటమి లక్ష్యమని తెలిపారు. వైసిపి మేనిఫెస్టోను చూసి సొంత పార్టీ వారే విస్మయానికి గురయ్యారన్నారు. ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసానికి పూనుకున్నారని విమర్శించారు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అరాచకాలకు పాల్పడిన జగన్‌కి వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. మద్యపాన నిషేధం హామీపై జగన్ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. పది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సామాన్య ప్రజలపై రూ. 75 వేల కోట్ల ఆర్థిక భారం మోపారని విమర్శించారు. రైతులను నిలువునా ముంచేశారన్నారు. ఉద్యోగులను మోసం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో అమలైన మైనార్టీల సంక్షేమ పథకాలను జగన్ తొలగించారని ఆరోపించారు. స్థానిక వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మత విద్వేషాలను రెచ్చగొడుతున్నారని, ఇది సరైన పద్ధతి కాదని హితవు పలికారు. సొంత చెల్లి పుట్టుకను విమర్శించిన జగన్ ఆలోచన విధానం, అరాచకాలపై కూటమి ఛార్జిషీట్ వేస్తుందని తెలిపారు. కందికుంటతో పాటు టిడిపి పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, వీరశంకర్, జనసేన పట్టణ అధ్యక్షుడు చలపతి, తదితరులు ఉన్నారు.

'కందికుంట'ను గెలిపించుకుందాం

తలుపుల : ఎన్నికల్లో కదిరి ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌ని గెలిపించుకుందామని టిడిపి నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి, బిజెపి, జనసేన పార్టీల నాయకులు మండలంలోని తురకవాండ్లపల్లి, కొరుగుట్టపల్లి, ఎర్రసానివారిపల్లి, తదితర గ్రామా ల్లో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. వైసిపి ప్రభుత్వ వైఫల్యాలు, అరాచక పాలన గురించి వివరించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా కందికంటను, ఎంపిగా బికె.పార్థసారధిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ ముబారక్, రాజారెడ్డి, శ్రీనివాసులు, జయచంద్ర, రామకృష్ణారెడ్డి, ఓబుల్‌రెడ్డి, సిద్ధమనాయుడు, రామాంజనేయులు, రఘునాథ్‌రెడ్డి, లోకు హాస్పిటల్ భార్గవ్‌రెడ్డి, నరసింహులు, రాజశేఖర్, ధర్మారెడ్డి, పార్థసారధి, నాగరాజు, వెంకటనారాయణ, సుబహాన్, నారాయణ స్వామి, రమణ, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

నైతిక విలువలతో కూడిన విద్య అవసరం

యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు

సమావేశంలో మాట్లాడుతున్న నక్క వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- ధర్మవరం టౌన్

సమాజంలో నైతిక విలువలతో కూడిన విద్య అందించడం ఎంతో అవసరమని అప్పుడే నవ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం ధర్మవరం పట్టణంలోని కాకతీయ విద్యా నికేతన్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు 2023 -24 సంవత్సరంలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 594 మార్కులతో నిత్యశ్రీ ధర్మవరం పట్టణ పరిధిలో మొదటి స్థానంలో సాధించిన సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర యుటిఎఫ్ అధ్యక్షులు నక్క వెంకటేశ్వర్లు, ఉమ్మడి జిల్లా ప్రముఖ ఆర్థోపెడిక్ డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయ చంద్రారెడ్డి, సుధాకర్, జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు హాజరయ్యారు. ఈ సందర్భంగా నక్కా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యతో ఎదిగి సమాజానికి ఉపయోగపడాలన్నారు. కాకతీయ విద్యానికేతన్ విద్యార్థులు 594 మార్కులతో ఫస్ట్ నిలవడమే కాకుండా 592 మార్కులతో పట్టణంలో తృతీయ స్థానంలో నిలవడం 500 మార్కులకు పైగా 36 మంది విద్యార్థులు రాణించడం హర్షనీయమని, అందుకు పాఠశాల యజమాన్యానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. విద్యార్థులు దృఢంగా ఉండాలని విలువలతో కూడిన విద్యతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. 594 మార్కులతో టౌన్ ఫస్ట్ నిలిచిన నిత్యశ్రీ కి రూ.10 వేలు క్యాష్ అవార్డు, మేమెంటో అందజేశారు. 592 మార్కులు సాధించిన అనూషకు రూ.8 వేలు క్యాష్ అవార్డుతో పాటు మెమెంటో అందజేశారు. పదో తరగతి పరీక్ష పాసైన మొత్తం విద్యార్థులకు అందరికీ మెమెం టోలతో పాటు బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులకు, సిబ్బందికి క్యాష్ అవార్డులతో పాటు నూతన వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫౌండర్ రామిరెడ్డి, కష్ణమ్మ, కరస్పాండెంట్ శెట్టిపి నిర్మలా జయ చంద్రారెడ్డి, డైరెక్టర్లు శెట్టిపి సూర్య ప్రకాశ్ రెడ్డి, పద్మ, ఉపాధ్యాయ బందం విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌పార్టీతోనే రాష్ట్రాభివృద్ధి

ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థనారాయణ

ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ అభ్యర్థి రంగన అశ్వర్తనారాయణ

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

కాంగ్రెస్ పార్టీ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్థనారాయణ తెలిపారు. ఆయన ఆదివారం స్థానిక కదిరి గేట్ వద్ద ఉన్న నేతన్న విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, నేతన్న విగ్రహానికి పాలాభిషేకం చేసి ప్రచారాన్ని ప్రారంభించారు. అక్కడి నుంచి సిపిఎం, సిపిఐ నాయకులతో కదిరి గేట్, శివానగర్, కేశవనగర్, వరలక్ష్మీ థియేటర్ రోడ్డు వరకు ఇంటింటా ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను తప్పక అమలు చేసి తీరుతామని తెలిపారు. చేనేతకు జీఎస్టీని మినహాయింపు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే సి ఏ ఏ, ఎన్ ఆర్‌సి, ఎన్‌పిఆర్, యుసిసి చట్టాలను రద్దు చేస్తామన్నారు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ, రైతు పెట్టుబడి మీద 50 శాతం లాభంతో మద్దతు ధర, ఉపాధి హామీ కూలీకి రోజుకు కనీసం రూ. 400 వేతనం, వృద్ధులు, వితంతువులకు రూ. 4వేలు, వికలాంగులకు రూ. 6వేలు పింఛను ఇస్తామని తెలిపారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య, ఇల్లు లేని వారికి రూ. 5 లక్షలతో ఇంటి నిర్మాణం, ప్రత్యేక హోదా, పదేళ్ల గ్యారెంటీతో తదితర పథకాలను వెనువెంటనే అమలు చేస్తామన్నారు. చేనేత వ్యాపారులు, కార్మికుల సంక్షేమానికి చేనేత బ్యాంకు ఏర్పాటు, పట్టు ముడి సరుకు కొనుగోలుకు 40 శాతం రాయితీ, చేనేత ప్రాంతాల్లో ప్రభుత్వ సహకారంతో ముడి సరుకు విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆంధ్ర సిల్క్ బోర్డు ఏర్పాటుతో పాటు ఆత్మహత్య చేసుకున్న నేతలకు ఆర్థిక సాయం చేసి ఆదుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఎం రైతు సంఘం నాయకుడు తాహీర్, సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, నారాయణస్వామి, మునఫ్,జాఫర్, కరీం, సాయి, శంకర్, రాజు, మన్సూర్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టిడిపితోనే మైనార్టీల అభివృద్ధి

మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్

ప్రజాశక్తి-లేపాక్షి

టిడిపితోనే ముస్లిం మైనార్టీల అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్సీ షేక్ మహమ్మద్ ఇక్బాల్ పేర్కొన్నారు. ఆయన ఆదివారం హిందూపురం టిడిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులు బికె.పార్థసారధి, బాలకృష్ణకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి టిడిపి ఎంపి, ఎమ్మెల్యే అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ముస్లిం మైనార్టీలను కోరారు. చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాలని అప్పుడే ముస్లిం మైనార్టీలకు ప్రత్యేకంగా సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఆయన వెంట మండల కన్వీనర్ జయప్ప, నాయకులు ఆనంద్‌కుమార్, షేక్షావలి ఉన్నారు.